

2లో..

## గిరిజన సంప్రదాయాలు ఉట్టి పడేలా ఏర్పాట్లు ఉండాలి

మంత్రి సీతక్క


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 23, నవంబర్ 2025 | 16 పేజీలు


కంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు కకావికలం అయ్యారు.ఇప్పటికే హిడ్మా వంటి నేతలు పోలీసులు ఎదురు కాల్పుల్లో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు కేంద్రంతో పాటు భద్రతా బలగాల ఉచ్చులో చచ్చే కంటే లొంగిపోవడమే మేలనే సంచలనిర్ణయానికి మావోయిస్టులు వచ్చారు.అడవుల్లో పోరా డేకంటే.. పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి ప్రత్యక్షంగా ప్రజాక్షేత్రంలో నిలబడతామని అంటున్నారు. పెరిగిన టెక్నాలజీ వల్ల మావోయిస్టుల అనుపానులు పట్టుకోవడం కష్టమని చెబుతున్నారు.ఈ క్రమంలో 37 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయినారు. వీరిలో మావోయిస్టు అగ్రనేతలు ఆజాద్ అలియాస్ గోపన్న అలియాస్ కొయ్యడ సాంబయ్య ఉన్నాడు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



# 30 ఏళ్ల అజ్ఞాతానికి.. తెర

డిజిపి ఎదుట లొంగిపోయిన ఆజాద్ అలియాస్ కొయ్యడ సాంబయ్య

ఆజాద్ పై 20 లక్షల రివార్డు

గతంలో జనజీవన స్రవంతిలో కలిసిన కొయ్యడ సాంబయ్య భార్య సుజాత

లొంగు"బాట"లో బడే దామోదర్..?

2 లో..



# టార్గెట్ల కోసం.. తంటాలు

మాటువేసి రహస్యంగా వీడియోలు తీస్తూ అందినకాడికి రుద్దుతున్న ట్రాఫిక్ చలాన్లు

సామాన్యుడిపై మోపుతున్న అదనపు భారం

ఇష్టరాజ్యాంగా ట్రాఫిక్ సిబ్బంది వ్యవహారం

వరంగల్ క్రైం, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ పరిధిలోని ట్రాఫిక్ సిబ్బంది ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. రహస్యంగా వీడియోలు తీశామా ఫెనాల్టీలు వేసామా ఆరోజు డ్యూటీ పూర్తి చేశామా అన్న చందంగా ప్రవర్తిస్తున్నారు. పాలకోసం వెల్లినా పాలకూరకోసం వెల్లినా వారికీ అవసరం లేదు చలాన్లు వేయడమే వారి డ్యూటీ. వాహనాలకు దస్తావేజులు ఉన్నాయా లేవా చూడకుండానే ఫెనాల్టీలు వేసి చేతులు దులుపుకుంటున్నారు. అతివేగం, ట్రిపల్ డ్రైవింగ్, ఆకతాయిలను వదిలేసి సామాన్యులపై భారం మోపుతున్నారు. వాహనాలను నడిపే అవగాహన ఉన్నవారు చాలాన్లను త్యక్షణమే గుర్తిస్తున్నారు. టెక్నీకల్ గా అవగాహన లేనివారు ఎప్పుడోగాని చూసే సరికీ వేళల్లో ఫెనాల్టేలు దర్శనం ఇస్తున్నాయి. అవగాహన లేని ఈ చలాన్లను చూస్తుంటే ఉన్నతాధికారుల సలహాలు సూచనలు



2 లో..



2 లో..

# ఇక చీరల పంపిణీ....!

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 22:

తెలంగాణ ప్రభుత్వం మరో పథకంకు అంకురార్పణ చేసింది. ఆరు గ్యారేంటీల పేరిట అధికారంలోకి వచ్చిన..... అందుల్లో కొన్ని పథకాలను మాత్రమే అమల్లోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఇందిరమ్మ చీరల పంపిణీ పేరిట మరో పథకంను ప్రారంభించింది. మహిళ సమైక్య సంఘాల్లోని మహిళలకు ఇందిరమ్మ చీరల పేరిట రాష్ట్ర ప్రభుత్వం చీరలను పంపిణీ

మహిళ సమైక్య సంఘాలకు చీరల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న ఇందిరమ్మ చీరలు

జిల్లాలోని 92,371 మంది మహిళ సంఘాల్లోని మహిళలకు అందనున్న చీరలు

స్థానిన సంస్థల ఎన్నికల ముందట ఇందిరమ్మ చీరల పేరిట మహిళలకు చీరల పంపిణీ.....?

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## 30 ఏళ్ల అజ్ఞాతవాసానికి తెర

**(మొదటి పేజీ తరువాయి..)**

**మావోయిస్టు పార్టీకి చెప్పే సరెండర్ అయ్యాము. మీడియా సమావేశంలో ఆజాద్.**

మావోయిస్టు పార్టీకి చెప్పే తాను సరెండర్ అయ్యానని ఆజాద్ తెలిపారు. శనివారం డీజీపీ ఎదుట లొంగిపోయిన 32 మంది మావోయిస్టులతో పాటు ఆజాద్ లొంగిపోయాడు. ఈ సందర్భంగా డీజీపీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎవరు అనేది తమకు తెలియదని, ఆ సమాచారం అందలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రస్తుతం ఇన్చార్జిగా దామోదర్ వ్యవహరిస్తున్నారని, కమిటీలో వెంకన్న కీలకంగా ఉన్నారని, వీరు కూడా ఆలోచించి జనజీవన స్రవంతిలో కలవాలని ఆజాద్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ పిలుపు మేరకే తాము సరెండర్ అవుతున్నామన్నారు.

**మూడు దశాబ్దాల అజ్ఞాతవాసనికి తెర**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంకు చెందిన ఆజాద్ 1995లోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఉంటూనే భద్రాద్రి కొత్తగూడెంఅల్లూరి సీతారామరాజు(బీకేఏఎస్ఆర్) డివిజినల్ కమిటీకి కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్రకమిటీ కార్యదర్శి హరిభూషణ్ మృతి తర్వాత ఆ హోదా కోసం ఆజాద్, మరో రాష్ట్రకమిటీ సభ్యుడు బడే చొక్కారావు ఆలియాస్ దామోదర్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దీంతో అప్పట్లో చంద్రన్న నేతృత్వంలోనే తెలంగాణ కమిటీని కొనసాగించారు. ఆజాద్పై రూ. 20 లక్షల రివార్డుంది.

**మరోవైపు మావోయిస్టు తెలంగాణ రాష్ట్రకమిటీకి చెందిన ఇంకో కీలక అగ్రనేత సైతం వీరితో కలిసి లొంగిపోనున్నట్లు సమాచారం**

మావోయిస్టు పార్టీకి సంబంధించి మరో భారీ లొంగుబాటుకి చర్చలు జరుగుతున్నట్టు మీడియాలో చర్చ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య ఎలియాస్ ఆజాద్ నేతృత్వంలో భారీగా క్యాడర్ లొంగిపోయిన క్రమంలో మరో భారీ లొంగుబాటు ఊహాగానాలు నిజం అవుతాయని సమాచారం.

తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న బడే దామోదర్, అదే కమిటీలో కీలకంగా ఉన్న వెంకన్న కూడా లొంగిపోనున్నట్లు సమాచారం. ఇటీవలే దామోదర్ ను రాష్ట్రకమిటీ కార్యదర్శిగా నియమించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... బడే దామోదర్ ఇప్పటికే కొందరి మధ్యవర్తిత్వంతో ఓ రాజకీయ నేతను సంప్రదించారని, వీరితోపాటు 30 మంది వరకు డివిజనల్, ఏరియా కమిటీల సభ్యులు లొంగిపోయేందుకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అతి త్వరలో వీరి లొంగుబాటును అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

## టార్గెట్ల కోసం తంటాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

గాలికి వదిస్తున్నట్లు కనిపిస్తుంది.

**నగరమంతా..**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో కార్ల ఓనర్లు, ద్విచక్ర వాహనధారులు ఎప్పుడు ఎక్కడ ఏ సందులోంచి ఫొటోస్ తీస్తున్నారో అర్థం కావడం లేదంటున్నారు. కూరగాయల మార్కెట్, బస్టాండ్, రైల్వేస్టేషన్, చుట్టూ ఖిలోమీటర్ ఎక్కడికెళ్లినా చలాన్లు వేయడం అర్థ రహితం అంటున్నారు. సిటీలో ఎక్కడ ఒక్క ఖిలోమీటర్ గుంతలు లేని రోడ్లు ఎక్కడున్నాయో చూపించమంటున్నారు. మోరీలకు రోడ్లకు తేడా లేకుండా ఉండే పరిస్థితులే ఉన్నాయి తప్పా మెరుగైన రహదారులు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు. సమయం సందర్భం లేకుండా గల్లీ సందు తేడా లేకుండా చలాన్లు వేయడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖాజీపేట, హన్మకొండ, వరంగల్ ట్రైసిటీలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ సిబ్బంది ఇదే తంతూ అని వాపోతున్నారు.

**ఇష్టారాజ్యంగా..**

నగరంలో దొంగతనంగా ఫొటోలు తీయడం ఒక పద్ధతి అయితే అధికారులు అడ్డా వేసి ఇష్టారాజ్యాంగం చలాన్లు వేయడం మరో పద్ధతిగా మారుతోంది. వాహనాలని చెకింగ్ కోసం ఆపిన క్రమంలో దస్తావేజులు అన్నీ ఉన్నా చలాన్లు వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెకింగ్ చేసిన సమయంలో పేపర్స్ చూసి పంపిన తర్వాత తిరిగి చలాన్లు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టార్గెట్ కోసం ఎవరైతే నాకేంటని చలాన్లు వేస్తున్నారనే సందర్భాలు ఉన్నాయి. ట్రాఫిక్, సివిల్ పోలీస్ అధికారులు టార్గెట్లకోసం తంటాలు పడాల్సి వస్తుందని స్వంత శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ డ్యూటీ, సివిల్ డ్యూటీ ఒక ఎత్తు అయితే చలాన్ల టార్గెట్ పూర్తి చేయడం మరో ఎత్తు అవుతుందని పోలీస్ శాఖ అఽధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**సమస్యలెన్నో..**

ట్రైసిటీలో ఇరుకు రోడ్లు, పార్కింగ్ ఆక్రమణలు, రోడ్లపై వ్యాపారాలు, అక్రమ నిర్మాణాలు ఎన్నో ఉన్నాయని నగర వాసులు చెబుతున్నారు.

ట్రిపల్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, స్పీడ్ డ్రైవింగ్, దస్తావేజులు లేని వాహనాలు, రాంగ్ రూట్ డ్రైవింగ్, కాలం చెల్లిన వాహనాలు, ఆటోల సమస్య ఇలా ఎన్నో ఉన్నాయని అంటున్నారు. అలాంటివి వదిలిపెట్టి కూరగాయలకు, షాపింగ్ కు, సినిమాలకు వచ్చే వాహనాలు, పార్కింగ్ చేసిన వాహనాలపై చలాన్ల దాడి చేయడం సరైన విధానం కాదని వాదిస్తున్నారు. ట్రాఫిక్ అధికారులు విధానాలకు అనుకూలంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని త్రినగరి వాసులు, సామాజిక వేత్తలు కోరుతున్నారు.

## ఇక చీరల పంపిణీ....!

**(మొదటి పేజీ తరువాయి..)**

భూపాలపల్లి జిల్లాలోని 8,500 మహిళ సమైక్య సంఘాల్లోని 92,371 మంది మహిళ సభ్యులకు ఒక్కో చీర చొప్పున చీరలను అందించనున్నారు. జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం ఇప్పటికే జిల్లాకు చేరుకున్న 70,085 గోడౌన్లల్లో భద్రపరచగా మరో 22,286 చీరలు జిల్లాకు చేరనున్నాయి.

**అప్పుడు బతుకమ్మ.... ఇప్పుడు ఇందిరమ్మ**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆపార్టీ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నామస్మారణ చేస్తోంది. ఇప్పటికే ప్రధాన పథకాలను ఇందిరమ్మ పేరిట అమలు చేస్తున్న ఆపార్టీ ఇప్పుడు మరో పథకంను ఇందిరమ్మ పేరిట అమల్లోకి తెచ్చింది. ఇందిరమ్మ చీరల పంపిణీ పేరిట మహిళ సమైఖ్య సంఘాల్లోని మహిళలకు చీరలు పంపిణీ చేస్తోంది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బతుకమ్మ పేరిట బతుకమ్మ పండుగ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రంగు రంగుల చీరలు పంపిణీ చేస్తే ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ చీరల పేరిట కేవలం మహిళ సమైక్య సంఘాల్లోని మహిళలకు మాత్రమే చీరలు పంపిణీ చేస్తుంది. మహిళ సమైక్య సంఘాల్లో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు మహిళలు ఉండాలనే నిబంధనలు ఉండటంతో 60 సంవత్సరాల వయస్సు గల వారికి ఇందిరమ్మ చీరలు లేనట్లే. చీరల పంపిణీలో మహిళలకు ఒకే రంగు కలిగిన చీరలనే పంపిణీ చేయడం గమనార్హం.. జిల్లాలో 92,371 మంది మహిళ సమైక్య సంఘాల సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 8,500 మహిళ సమైఖ్య సంఘాల్లో 92,371 మంది మహిళ సభ్యులు ఉన్నారు. వీరిలో ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ పేరిట చీరలను పంపిణీ చేయనుంది. ఇందుకోసం జిల్లాకు ఇప్పటికే 70,085 చేరుకోగా మిగిలిన 22,286 చీరలను జిల్లాకు త్వరలో చేరుకోనున్నాయి. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాటారం, భూపాలపల్లి మండల కేంద్రాల్లో ప్రారంభించనున్నారు.. మండలాల వారీగా మహిళ సమైఖ్య సభ్యుల వివరాలు

**. స్థానిక సంస్థల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ పనిచేసేనా....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకంకు రాజకీయరంగు పులుముకుంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్‌లో నిర్వహించేందుకు రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయించిన తరుణంలో నవంబర్ నెలలోనే ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహించడం మహిళ ఓటర్లను ఆకర్షించేందుకే అనే వాదనలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం బతుకమ్మ పేరిట మహిళలకు చీరలు పంపిణీ చేసేది... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు దసరాలు అయిన ఇప్పటి వరకు బతుకమ్మ పండక్కు చీరలు పంపిణీ చేయలేదు. కానీ మహిళ సమైక్య సంఘాలకు చీరలు ఇవ్వాలని నిర్ణయించిన ...అది అమల్లోకి రావడానికి చాలా కాలమే పట్టింది. గతంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చీరలు వస్తే ఇప్పుడు 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల మహిళలకు చీరలు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకు ఇవ్వని చీరలను మహిళ సమైక్య సంఘాల్లోని మహిళలకు ఇవ్వడం ద్వారా మహిళల్లో ఉన్న అసంతృప్తిని కాస్త చల్లార్చవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ పథకంకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. మరి ఇందిరమ్మ చీరలు స్థానిక సమరంలో కాంగ్రెస్‌కు అనుకూలిస్తాయో లేక అందరికి చీరలు రాలేదని బెడిసి కొడుతాయో చూడాలి

**ఇది కోతల ప్రభుత్వం**

**. గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే**



మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రతి పథకంలో కోతలు విధిస్తూ కోతల ప్రభుత్వంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సమైక్య సంఘాల పేరిట 18 నుండి 60 సంవత్సరాలలోపు ఉన్న వారికి మాత్రమే చీరలు ఇవ్వడం అన్యాయం. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలి. లేని పక్షంలో మహిళల నుంచి వ్యతిరేకత తప్పదు.

## గిరిజన సంప్రదాయాలు ఉట్టి పడేలా ఏర్పాట్లు ఉండాలి

**మంత్రి సీతక్క**

**మేడారం జాతర పనులను యజ్ఞంలా చేపట్టాలని సూచన**

**నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను శనివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో మంత్రి సీతక్క, కలెక్టర్, పి.ఓ. తో కలిసి నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పి. ఆర్., ట్రైబల్ వెల్ఫేర్, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్, విద్యుత్, టూరిజం, ఫారెస్ట్, వైద్య, దేవాదాయ శాఖ అధికారులతో మేడారం జాతర పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు మేడారం లోని గిరిజన మ్యూజియం, మిషన్ భగీరథ ఓ హెచ్ ఆర్ ఎస్ వాటర్ ట్యాంకులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మల్లంపల్లి, కటాక్షపూర్ జాతీయ రహదారి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మంగపేట బస్టాండ్ నిర్మాణ పనులు డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని అన్నారు. మహాజాతరకు ముందు వనదేవతలను దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్న క్రమంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని అన్నారు. మహా జాతరను విజవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. సమ్మక్కసారలమ్మల కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా తెలిసే విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. అదనపు లేబర్, యంత్రాలు, నిపుణులను సమకూర్చుకొని నిర్ణీత సమయానికి పనులన్నీ పూర్తి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏపిఓ వసంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన సిపి

**వరంగల్ క్రైం నవంబర్ 22 ప్రభాతవార్త**



నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడం సాక్ష్యాలను సేకరించే ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు. ఏదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించే మెరుగైన అవకాశం ఉందన్నారు. మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ వాహనంలో విధులు నిర్వహించే ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు, ఆర్. ఐ లు, ఫింగర్ ప్రింట్ ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



ధర్మసాగర్ నంబర్ 22 (ప్రభాతవార్త): ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మసాగర్ వేలేరు మండలాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎంపీ కడియం కావ్య స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పంపిణీ చేశారు. మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తూ ఆర్థిక అభివృద్ధిని సాధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో ధర్మసాగర్ వేలేరు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఆరోగ్యంగా బాగుండాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు పెట్రోల్ బంకులు దాదాపు 150 బస్సులను మహిళలకు కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా సోలార్ పవర్ ప్లాంట్ లు కూడా మహిళలకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కుట్టు కేంద్రాల మహిళలకు ఉపాధి అవకాశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని పేర్కొన్నారు . మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రం ప్రగతి సాధిస్తుందన్నారు. మహిళలు విభిన్న రంగాల్లో ప్రథమంగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు చాలా బాగున్నాయని తనకు ఒక చీరను అందిస్తే మరొక ప్రోగ్రాం కు ధరించి వస్తానని అన్నారు. ఆకాశం రంగును ప్రతిబింబించే విధంగా చీరలను నీలం రంగుతో ఎంతో ప్రణాళికతో తయారు చేయించారని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి చేయూతనందిస్తోందన్నారు. ఇందిరమ్మ చీరలు మహిళలు మెచ్చే విధంగా ఉన్నాయన్నారు. పట్టు చీరల మాదిరిగా ఇందిరమ్మ చీరలు ఉన్నాయని అన్నారు. గతంలో పంపిణీ చేసిన చీరలు ఇలా ఉండేవి కావని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు సన్న బియ్యం పంపిణీ తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఒక్కో మండలంలోని మహిళా సమాఖ్య ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా బస్సును కొనుగోలు చేసి ఇవ్వాలని వాటి ద్వారా మహిళా సమాఖ్యలు ఆర్థికాభివృద్ధిలో నిలుస్తున్నాయన్నారు. వేలేరు మండల సమాఖ్యకు బస్సును కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. మహిళా శక్తి కార్యక్రమాల కింద వేలేరు ధర్మసాగర్ మండలాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభివృద్ధిలో మండలాలను ముందువరుసలో నిలపాలన్నారు. మండలాల్లోని అన్ని గ్రామాలలో ఇంటింటికి చీర చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో సోలార్ పవర్ ప్లాంట్ లు ఆర్టీసీ బస్సుల కేటాయింపు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ లో భాగస్వామ్యం చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించి రాష్ట్ర ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. జిల్లా సమైక్య ఆధ్వర్యంలో జిల్లాలోనే ధర్మసాగర్ లో సెరికల్చర్ యూనిట్ ను త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలే వాటి నిర్వహణ చేస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని మరిన్ని మండలాల్లోనూ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాలలో మహిళలు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తహసిల్దార్లు సదానందం కోమి ఎంపీడీవోలు అనిల్ కుమార్ లక్ష్మీ ప్రసన్న ఇతర అధికారులతో పాటు ధర్మసాగర్ వేలేరు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## వినయ్ భాస్కర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్

నవంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా భద్రకాళి అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన దాస్యం వినయ భాస్కర్, రేవతి భాస్కర్, కృషికా భాస్కర్, కృష్ణం భాస్కర్ లకు తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు, అయ్యప్ప ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. రాబోయే కాలంలో వినయ్ భాస్కర్ కి మరింత ఎక్కువగా ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ములిదశ ఉద్యమకారుడు అన్నారు.

# రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాలు లో ఇందిరమ్మ చీరల పంపిణీ




నవంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్లో వర్ధన్నపేట నియోజకవర్గం లోని హసన్ పర్తి, ఐనవోలు మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలను ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లు పంపిణీ చేశారు. మహిళా సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాలులో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని హసన్ పర్తి, ఐనవోలు మండలాలకు చెందిన చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎంపీ కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇందిరా గాంధీ అంటేనే ఉక్కు మహిళా అని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో మహిళలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను మహిళల ద్వారా ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళలకు వెన్నంటి ఉందన్నారు. ఒకప్పుడు మహిళలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ఒప్పుకునే పరిస్థితి లేదని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తామని బ్యాంకులే ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ మహిళలను ముందుకు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంఘాలను ముందుండి నడిపిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఆడపడుచులు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హసన్ పర్తి, ఐనవోలు మండలాల ఎంపీడీవోలు సుమన వాణి, నర్మద, ఇతర అధికారులు, హసన్ పర్తి, ఐనవోలు మండలాల మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీమాత్మా హైస్కూల్లో ఘనంగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ పోటీలు

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 22

శనివారం నాడు శ్రీమాత్మా హైస్కూల్లో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినాయి ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాలైన వేషాదారులతో వివిధ రకాలైన వృత్తుల వారి యొక్క వేషధారణతో పలువురిని అబ్బురపరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల సంస్కృతులకు సంబంధించిన వేషధారణలు అలవాటు చేసుకోవాలని అన్ని రకాల సంస్కృతులను గౌరవించాలని అన్ని వృత్తుల వారిని సమానంగా చూడాలని అందరూ సమానత్వంతో మెలగాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుంట సరిత రమేష్ పాఠశాల ఇన్చార్జి కిరణ్ మరియు ఉపాధ్యాయులు దయాకర్ రవీందర్ పందిరినాథ్ జీవన్ మహేందర్ కపిల్ స్నిజా అరుణ సంజన సైనిక మాధవి గౌతమి సుమలత లావణ్య రజిత షమీం పూజ అనిత తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు పార్టీ పగ్గాలు...!

**-జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బట్టు కరుణాకర్**

భూపాలపల్లి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు పార్టీ పగ్గాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్‌యుఐ కార్యకర్తగా బట్టు కరుణాకర్ ప్రస్థానం మొదలు పెట్టి ఆ తర్వాత మండల యూత్ నాయకుడిగా జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఎన్నికై జిల్లాలో మంత్రి శ్రీధర్‌బాబుకు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు అత్యంత సన్నిహితుడిగా నమ్ముకున్న కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని నమ్మకంతో నిత్యం కార్యకర్తలకు విద్యార్థులకు అందుబాటులో ఉండి కష్టపడే నైజాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శనివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటించిన డిసిసి అధ్యక్షుల జాబితాలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన యువనేత బట్టు కరుణాకర్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా బట్టు కరుణాకర్‌ను కాంగ్రెస్ శ్రేణులతో పాటు అభిమానులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## విద్యార్థులు లేక మూతపడిన ప్రాథమిక పాఠశాల

మహాదేవపూర్, నవంబర్ 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మెట్‌పల్లి (కన్నెపల్లి)లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లేక మూతపడి దర్శనమిస్తుంది. గతంలో కొంతమంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో చదువుతుండేవారు కాగా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పలు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోగా విద్యార్థులు లేక మూతపడింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సర్కారు బడులపై ప్రత్యేక శ్రద్ధ వహించి తెలంగాణ వ్యాప్తంగా కొంతమేర బడ్జెట్ కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను, నూతన సదుపాయాలను అందిస్తుంది. సర్కారు బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్న విద్యార్థులు హాజరు కాకపోవడంతో కొంతమేర తెలంగాణ సర్కారును కలవరపెట్టే అంశమే. ఇదే విషయమై మండల విద్యాధికారి బాళ్నే ప్రకాష్ బాబుని వివరణ అడగగా విద్యార్థులు లేక మూసివేశామని అన్నారు. పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయుడిని బొమ్మాపూర్ పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించామని వారు తెలిపారు.

## బేటీ బచావో బేటీ పడావో

**-ఆడపిల్లల చదువు దేశానికి రక్షణ..**

మహాదేవపూర్, నవంబర్ 22, ప్రభాతవార్త



కాళేశ్వరంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు డిహెచ్ డబ్ల్యు సిహెచ్ఎల్, సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాల కార్మికులను భేటీ బచావో భేటీ పడావో అనే నినాదంతో పిల్లలకు విద్య పట్ల మక్కువ కలిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బాలల హక్కులు అదేవిధంగా మహిళలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే 181, 1098, 1930 హెల్ప్ లైన్ నెంబర్లకు కాల్ చేసే విధంగా బాలికలకు అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ దాసరి బాలకృష్ణ, డిహెచ్ఈడబ్ల్యూ అనూష, మమత, సఖి మాధవి, చైల్డ్ హెల్ప్ లైన్ కళావతి, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పట్ల స్పష్టమైన అవగాహన అధికారులు కలిగి ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-భూ సేకరణ ప్రగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షా..**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలకు భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పంట కాలువల నిర్మాణానికి ఎంత భూమి అవసరం ఉంది, ఎంత మంది రైతుల భూములు కోల్పోతున్నారు, ఎన్ని ఎకరాలు అవసరం అవుతుందనే అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రాజెక్టు ప్రగతిపై ప్రతి వారం సమీక్ష ఉంటుందని గత వారం సమీక్షలో చేసిన సూచనల మేరకు, ఈ వారం వరకు సాధించిన పురోగతిని సమీక్షి ంచారు. సర్వేలో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూ వివరాలు, పంటల సాగుపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పంట కాలువల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా సాగేందుకు, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసీ రమేష్, ఇరిగేషన్, మహదేవపూర్, కాటారం, మల్హర్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు..

**-రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...**

**-పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్**

**-వరి ధన్యకొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చైర్మన్**

మహముత్తారం, నవంబర్ 22, ప్రభాతవార్త



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మహాముత్తారం, ములుగుపల్లి, కోణంపేట, మీనాజీపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మెన్ సోమ శాంతకుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని చైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ దండు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణి అనూష, పిఏసిఎస్ సిఈఓ మార్క శ్రీధర్ గౌడ్, డైరెక్టర్‌జయపాల్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి**

**-రేగులగూడెంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కె) ఆధ్వర్యంలో రేగులగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన ప్రారంభోత్సవం శనివారం జరిగింది. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, డైరెక్టర్లు ఐలి రాజబాబు, జక్కుల అజయ్ కుమార్, అయిత కృష్ణవేణి, ఏఎంసీ డైరెక్టర్లు పిల్లమర్రి రమేష్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, రైతులు భాస్కర్, సమ్మయ్య, దోమ బాపు, రవీందర్, సాగర్ నగేష్, మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో వైద్య ఆరోగ్య అధికారుల పర్యటన

**-పౌష్టికాహారం, క్రీడల పట్ల అవగాహన**

కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగకస్తూరిబా బాలికల హాస్టల్, మేడిపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో హాస్టల్స్ లలో శనివారం వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. బాలికలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సికిల్ సిమియా రక్తహీనత రక్త పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్‌బి పర్సంటేజ్ ఈ పరీక్ష ద్వారా రక్తహీనత తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బాలికలకు పర్సనల్ హైజిన్ వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాషింగ్ పౌష్టిక ఆహారం గురించి క్రీడల పట్ల ఆసక్తి బాలికలకు ధ్యానము యోగ మెడిటేషన్ గురించి అవగాహన కల్పించారు. శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పిల్లలకు శీతాకాలంలో ఎప్పుడు తినే ఆహార పదార్థాలను వేడిగా వడ్డించాలని తెలియజేశారు. పరిశుద్ధమైన నీటిని త్రాగునీటికి ఉపయోగించాలని, వండిన పదార్థాల మీద తాగునీటిపై వాడుకునే నీటిపై ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలన్నారు. శానిటేషన్ వంటశాలలో భోజనశాలను స్టోర్ రూములను పరిశీలించారు. మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఎం.మౌనిక, జిల్లా ఎపిడమిక్ ఇన్చార్జి టి.రమేష్ కుమార్, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు భోజనాన్ని తనిఖీ చేసి పిల్లలతో సహా భోజనాలు చేశారు. ఈ వైద్య శిబిరాలలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం మౌనిక, జిల్లా ఎపిడమిక్ టీ.రమేష్ కుమార్, కాపర్తి రాజు, తలకోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, డ్రైడే ప్రత్యేక సతీష్, మహిళా హెల్త్ అసిస్టెంట్ కమ్మరి రజిత, కస్తూరిబా హాస్టల్ ఏఎన్ఎం లక్ష్మి , గిరిజన ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం లక్ష్మి , కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు లత, స్వరూపారాణి, బాలికలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు

పర్వతగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త

సీసీ కెమెరాలు అమర్చుకోవడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చని ఏసిపి వెంకటేష్ అన్నారు. శనివారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ నందు పర్వతగిరి మండలంలోని వర్తక సంఘాలు, వర్తకులతో ఏసిపి, పర్వతగిరి సీఐ బి రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్, మీటింగ్ పెట్టి సీసీ కెమెరాల విశిష్టత గురించి షాపు యజమానులతో చర్చించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు డేగ కన్నుల పనిచేస్తాయని నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు సహాయంతో నేరస్తులను గుర్తించడానికి సులువు అవుతుందని తెలియజేసినారు. ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని గుర్తు చేసినారు. షాప్ యజమానులు కూడా సీసీ కెమెరాలు పెట్టుకొనుటకు ఆసక్తి కనబరిచినరని తెలియజేసినారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

దుగ్గొండి నవంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న దేశ వ్యాప్తంగా జరుగు మండల కేంద్రంల ముందు ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు కోరారు. గిర్నిబావిలో తెలంగాణ రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుచ్చకాయల కృష్ణారెడ్డి కుశరాజు చెల్పూర్ మొగిలి గార్ల అధ్యక్షతన జరిగిన కార్మిక కర్షకమండల సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు తన ఉపన్యాసం కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వము ప్రజలను మతం మత్తులో ముంచి ప్రజల ఆస్తులను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అంటకట్టుతున్నది దీంతో దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి దేశ సంపదలో నూటికి ఒక శాతంగా ఉన్న కోటీశ్వరుల చేతిలో 60 శాతం సంపద పోగు పడగా అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల చేతులలో నూటికి మూడు రూపాయలు మాత్రమే ఉన్నాయి ఈ విధంగా పెరుగుతున్న తీవ్రమైన అసమానతలతో ప్రజలు తీవ్రమైన ఇక్కట్లపాలవుతున్నారు విద్యా వైద్యం రంగాలను ప్రైవేటు వ్యక్తులలో పెట్టడం కేంద్ర ప్రభుత్వం ఈ



రంగాలకు రోజురోజుకు నిధులు తగ్గించడంతో ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాసంస్థలు దవాఖానాలు అసౌకర్యలతో కునారిలుతున్నాయి ఈ స్థితిలో ప్రజలకు సరైన సేవలు అందించలేకపోతున్న పరిస్థితి ఉంది దీనితో విద్యా వైద్య రంగాలలో ప్రైవేట్ రంగ సంస్థలు ప్రజల్ని తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయి ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చుకొని ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వము గత ఐదు సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను విరమించుకుంటున్నానని రాతపూర్వకంగా రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చినప్పటికీ మాటమీద నిలబడకుండా పరోక్షంగా అదేవిధానాలను అమలు చేస్తూ రైతాంగాన్ని దివాలా తీయిస్తు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు చట్టం తేకుండా రైతాంగాన్ని దగా చేస్తున్నది కార్మికులకు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది ఈ లేబర్ కోడ్ లు అమలు చేసినట్లయితే కార్మికులు తీవ్రంగా ఇక్కట్ల పాలు అవుతారు కావున లేబర్ కోడలను విరమించుకొని కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి అసంఘటిత కార్మికులకు ప్రధానంగా భవననిర్మాణ కార్మికులకు తీసుకొచ్చిన బీమా రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్ ఇవ్వడంతో కార్మికులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని క్రమక్రమంగా నీరుగారుస్తూ పనులపై అనేక ఆంక్షలు విధిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నీరుకారుస్తున్నది ఈ విధానాలకు వ్యతిరేకంగా సమస్త రంగాలలో ఉన్న ప్రజానీకాన్ని సంఘటిత పరిచి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉంది అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరుగు ప్రదర్శనలు ధర్నాలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు ప్రజలను అధిక సంఖ్యలో సమీకరించాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు చాగంటి వెంకటయ్య, రైతు సంఘం నాయకులు అక్క పెల్లి సుధాకర్, కొంగర నరసింహా స్వామి, కోడెం రమేష్, సిఐటియు నాయకులు పుట్టపాక రాజు, కొండ బత్తుల కృష్ణమూర్తి బిల్వేర్ నారాయణ యారా నాగరాజు కనకమల్లు పుచ్చకాల మహేందర్ రెడ్డి గొర్రె సంజీవరెడ్డి బీరం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని ఉమ్మడి పాపయ్యపేట గ్రామ మాజీ సర్పంచ్ భూక్య బాలు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. ధర్మ తండాలో మాజీ సర్పంచ్ భార్య భూక్య మంగమ్మ మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ నాయక్, మాజీ ఎంపి టిసి రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, అమృతండా గ్రామ అధ్యక్షుడు అబ్బులు నాయక్, మేగ్యా నాయక్, నాయకులు బొంత శ్రీను శంకర్ నాయక్, మేడి సంతోష్, ఉప్పరి వీరా స్వామి, ఉప్పరి నర్సింహ స్వామి, సిద్ధ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జల్లి విద్యార్థి

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని వేముల రామ్ చరణ్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం జగన్ మోహన్ రెడ్డి ఎంఈఓ బైరి సరళ తెలిపారు. ఈనెల 20న ములుగు జిల్లాల్లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలలో అండర్ 17 ఇయర్స్ విభాగంలో విద్యార్థి వేముల రామ్ చరణ్ అత్యుత్తమ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇట్టి పోటీలు ఈనెల 22,23,24 తేదీలలో హైదరాబాదులో జరుగుతాయన్నారు. కాగా ప్రతిభ చాటిన విద్యార్థి రామ్ చరణ్ తో పాటు ప్రోత్సహిస్తున్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు గుగులోత్ బిక్షపతిలను అభినందించారు ఏపీఎస్ చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, పద్మావతి రాము తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

-రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొరబోయిన కుమార స్వామి

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి పిలుపునిచ్చారు. నర్సంపేట మండల నాయకులు బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొరబోయిన కుమార



స్వామి మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము దేశ సంపదను కార్పొరేట్ యజమానులకు దోచిపెడుతూ ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాడని, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వినాశ కరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తున్నాడని, రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు చేసే సందర్భంలో రైతాంగానికి ఇచ్చిన వ్రాతపూర్వక హామీ ప్రకారం రైతు పండించిన పంటకు మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంటు లో చేసి రైతాంగానికి ఇచ్చిన వ్రాతపూర్వక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వ్యవసాయ కూలీలకు పనికల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తున్నాడని, యదావిధిగా గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26జరిగే ధర్నాలో ప్రజలు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజాసంగాల నాయకులు కందికొండ రాజు, గద్దమీది బాలకృష్ణ, జినుకల చంద్ర మౌళి, రాజులపాటి సూరయ్య, అన్వర్, పత్కల సుధాకర్, పెండ్యాల సారయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినీలు క్రీడల్లో రాణించాలి

నల్లబెల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త



విద్యార్థినీలు చదువులతోపాటు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని నల్లబెల్లి పిఆర్టియుటిఎస్ అధ్యక్షులు ఉడుత రాజేందర్ అన్నారు. నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న హారిక, మహాలక్ష్మి ,్ర,అక్షి తలు, ఇటీవల రాష్ట్రస్థాయి రన్నింగ్, లాంగ్ జంప్, షాట్పుట్లో మొదటి మూడు స్థానాల ద్వారా రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు నల్లబెల్లి పిఆర్టియుటి ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని, వారిని ప్రోత్సహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య, ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పిఆర్టియు టీఎస్ సంఘ రాష్ట్ర బాధ్యులు లడే రవీందర్, డి శ్రీధర్ బాబు, పురం బద్రీనాథ్ జిల్లా బాధ్యులు కే నాగరాజు, శనిగరం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు ఏ పద్మజ , బి ప్రమీల, కే భారతి, జి రజిత, బి మలల్ రావు, ఎన్ ప్రశాంత్, ఏ రాము, బలరాం నాయక్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన కస్తూర్బా గాంధీ విద్యార్థినీలు

దుగ్గొండి, నవంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 20న ములుగు జిల్లాలో 17 బాలికల విభాగంలో బి సమీరా 65 కేజీలు, సిరి 61 కేజీలు, మీనాక్షి 43 కేజీల విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈనెల 22, 23, 24 వ తేదీల్లో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో రాణిస్తే ఏ పనినైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీయులు, పీఈటి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నల్లబెల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని ముచ్చింపుల, రంగాపురం, రేలకుంట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఐకెపి కేంద్రాలను నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మైనాలఅశోక్, ఇస్తారు శేఖర్, మండలం కార్యదర్శి జిల్లా మునిందర్, జెట్టి రామూర్తి, మాజీ మండలం అధ్యక్షులు రఘుపతి రావు, నాయకులు జంగిలి మోహన్, వెంగలేదాస్ రమేష్, రవీందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బోట్ల సారయ్య , వ్యవసాయ అధికారి అనురాధ, ఏపిఎం సుధాకర్, సీఆర్పీ రాధిక, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,**
*బీబీనగర్, నవంబర్ 22 (ప్రభాతవార్త):*

సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మగ్దంపల్లి, గొల్లగూడెం, రావి పహాడ్, రావి పహాడ్ తండా, మాదారం గ్రామాలలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా గ్రామాలలో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయంతో గ్రామాలలో హెచ్ఎండిఏ నిధులతో ఈ ప్రభుత్వంలో లేని విధంగా అధిక నిధులు పెట్టి గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన దొడ్డ బియ్యం తినలేక పోయే వారమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్ ఆయంలో 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేకపోయిందని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో ఇల్లు రానివారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో భునాదిగాని కాలువ అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.



రైతులకు ఇబ్బంది లేకుండా, క్రాప్ హాలిడే లేకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బొల్లెపల్లి కాలువ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 24వ తేదీ నుండి నియోజకవర్గంలో మహిళలకు గతంలో ఇచ్చిన చీరల మాదిరిగా కాకుండా నాణ్యమైన చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నదే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన సాగిందని, దోచుకో దాచుకో అన్న విధంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, జిట్టా మహేందర్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, దూడల మధు గౌడ్, మండడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదునెట్టెంబడి మహా పడిపూజ

*బీబీనగర్, నవంబర్ 22 (ప్రభాతవార్త):*



మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బండారి ఆగమయ్యగౌడ్, కుమారుడు కిషోర్ గౌడ్ ఇరువురి 18వ, పదునెట్టెంబడి మహా పడిపూజ శనివారం ఘనంగా జరిగింది. మహా పడిపూజ కార్యక్రమంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, ప్రమోద్ కుమార్, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సంధి గారి బసవయ్య, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మన్నే బాలరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,, లోకదాసు ఉప్పలయ్య, సోమ ముత్యాలు, యువజన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, గురు స్వాములు, స్వాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ వివక్షత తగదు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**
*రామన్నపేట, నవంబర్ 22 (ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోళ్లలో మిల్లు యాజమాన్యాలు రాజకీయ ఒత్తిళ్లతో వివక్షత చూపడం తగదని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ఇంద్రపాలనగరం గ్రామవాసి మందడి సాగర్ రెడ్డి పండించిన పంటను కాంటాను వేసి మిల్లుకు పంపించిగా వారు తిప్పి పంపించడం పట్ల శనివారం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీకి చెందిన మందడి సాగర్ రెడ్డి పండించిన వడ్లను మిల్లు యాజమాన్యం వడ్లు కచ్చితంగా దించుకోవాల్సిందేనని ఆయన పట్టుబట్టారు. నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్న వడ్లు ఎందుకు దించుకోవడంలేదని ప్రశ్నించగా మిల్లు యాజమాని పైనుండి ఒత్తిడి ఉందని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల పంటను తీసుకోవద్దని తనకు ఆదేశించినట్టు ఆయన సమాధానం ఇవ్వడంపై చిరుమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అలాగే సివిల్ సప్లై



డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో వివక్షకు పాల్పడినా, రైతుల పంటల స్వీకరణలో ఆటంకాలు సృష్టించడం ఎట్టి పరిస్థితిలో సహించబోమని ఆయన హెచ్చరించారు. సదరు రైతు పండించిన పంటను రెండు గంటలలో దించుకోకపోతే బి.ఆర్.ఎస్ పార్టీ నేతృత్వంలో కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి భువనగిరి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా గుడిపాటి నరయ్య

*తుంగతుర్తి, నవంబర్ 22. (ప్రభాతవా*



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి దివంగత నేత దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడు అయిన గుడిపాటి నరసయ్య నియామకం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నాయి. గుడిపాటి నరసయ్య ప్రస్థానం విప్లవ పార్టీలో ప్రారంభమై మాజీ మంత్రి దివంగత నేత దామోదర్ రెడ్డి ఆశీస్సులతో విప్లవ పంతాను వీడి జనజీవన స్రవంతిలోకి రావడం ఆనాటి ప్రభుత్వం నరసయ్యకు ఉపాధి కల్పించడం జరిగింది. ఆటో రిక్షా నడుపుతూ కాంగ్రెస్ పార్టీలో దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా పని చేస్తూ నాడు జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో దామోదర్ రెడ్డి ఆశీస్సులతో ప్రథమంగా జెడ్పిటిసిగా ఘన విజయం సాధించారు. 2001 నుండి 2006 వరకు జడ్పీటీసీగా కొనసాగారు తుంగతుర్తి మండల జెడ్పిటిసిగా కొనసాగుతూ దామోదర్ రెడ్డికి కుడి భుజంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేశారు .అనంతరం గాంధీభవన్ కు వెళ్లకుండానే దామోదర్ రెడ్డి ఆశీస్సులతో 2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా అసెంబ్లీ టికెట్ రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో నరసయ్య పరాజయం పాలయ్యారు. అనంతరం మరోమారు 2014 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రావడం జరిగింది కానీ రాజకీయ సమీకరణాల కూర్పులో భాగంగా ఉద్యమకారుడైన అద్దంకి దయాకర్ కు ఏఐసీసీ బీఫామ్ ఇవ్వడంతో నరసయ్యకు టికెట్ దక్కలేదు .అయినా పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నరసయ్య పని చేశారు నరసయ్య సతీమణి గుడిపాటి వెంకటరమణ 2013లో తుంగతుర్తి మండల సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ నంటిపెట్టుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన నరసయ్యకు ఏఐసిసి సూర్యాపేట జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం బడుగు బలహీన వర్గాలకు పార్టీ కోసం కృషి చేసిన వారికి న్యాయం జరిగిందని మాట వినవస్తుంది .పార్టీ కోసం పనిచేసిన వారిని ఎల్లప్పుడూ పార్టీ గుర్తిస్తుందని ఎంతోమంది పోటీపడిన సూర్యాపేట డిసిసి అధ్యక్ష పదవి దళితుడైన నరసయ్యకు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది

# రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**..జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**
*వలిగొండ నవంబర్ 22 (ప్రభాత వార్త):*



రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బంది పడ్డారని ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందని మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది. ఇప్పటివరకు 1,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రైతుల ఖాతాలలో 80 కోట్లు రూపాయలు జమ చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు పడుతున్నాయని అన్నారు. టాబ్ ఎంట్రీ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించడం జరిగింది. పత్తి కొనుగోలు విషయంలో కొత్త విధానంలో స్లాట్ బుకింగ్ ఉన్నందున రైతులు అవగాహన చేసుకోవాలని మాయిశ్చరైజే చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ఆలస్యం జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి, ఎంఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం**
*బీబీనగర్, నవంబర్ 23 (ప్రభాతవార్త*



:పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని, ప్రజలు ప్రభుత్వ వైద్య వనరులపై నమ్మకం పెంపొందించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పిహెచ్‌సీ భవణం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని రేపటి నుండి వైద్య సేవలు కొత్త భవణంలో కొనసాగుతాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కాకుండా ప్రభుత్వ దవాఖానలను ఉపయోగించుకోవాలని, ప్రజలు ప్రభుత్వ వైద్య వనరులపై నమ్మకం పెంపొందించుకోవాలన్నారు. అర్హులైన అత్యాధునిక వైద్యులు పిహెచ్‌సిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రైవేటు దవాఖానలో చేసే వైద్యమే ఇక్కడ కూడా చేస్తారని ప్రజలు ప్రభుత్వ దవాఖానలలో వైద్య సేవలు పొందాలన్నారు. రోగులకు చికిత్సలో అంతరాయం లేకుండా వైద్యులు సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జడ్పీ సిఈఓ శోభారాణి, డిఎంహెచ్ఓ జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిస్టీ, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, పొటోళ్ళ శ్యామ్‌గౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శనివారం వెంకటాపూర్ మండలం లోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు ఇరువై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నదని, మహిళా సంఘాల ద్వారా వచ్చే ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్ కు తరలించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ



సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీడీవో రాజు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ,మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు

### ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### న్యాయవాదులు మేకల మహేందర్ భానోత్ స్వామి దాస్



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ,నవంబర్ 22:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. శనివారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం గురించి, విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి, మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. యువత మత్తుకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని , ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ చందర్, జూనియర్ లెక్చరర్స్ బి చరణ్, ఎం గోవర్ధన్, కిరణ్ కుమార్, సుస్మిత, లక్ష్మినారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు సంస్కృతి, కలలు సాహిత్యం రంగాల్లో రాణించాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్





**నల్గొండ టౌన్ నవంబర్ 22, ప్రభాతవార్త:** యువత చదువులోనే కాకుండా, సంస్కృతి, కళలులు, సాహిత్యం, పెయింటింగ్ రంగాలలో రాణించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2025 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జె సి మాట్లాడుతూ.. నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీభవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతిక కావాలని, యువత చదువులోనే కాకుండా సంస్కృతి, కళలులు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ ల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేంద్, నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్ , కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనిషా సింగ్, బాలు తదితరులు పాల్గొన్నారు .

## నేడు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ

**నవంబర్ 22 ప్రభాత వార్త తిప్పర్తి**

తిప్పర్తి మండలం లోని ఆదివారం. సోమవారం ఇందిరమ్మ మహిళ శక్తి చీరలో పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సుధాకర్. ఏపిఎం సంకు హరికుమార్ తెలిపారు తిప్పర్తి మండలానికి 8350 ఇందిరమ్మ చీరలు వచ్చినట్టు తెలిపారు. అన్ని గ్రామాలలో ఆటోల ద్వారా చీరలు పంపిస్తున్నట్లు తెలిపారు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సంఘం మహిళ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. 23వ తేదీ. మామిడాల .గడ్డి కొండారం .గోదావరి గూడెం. శిలార్మియగూడెం. ఏ దుప్పలపల్లి. ఎర్రగడ్డ గూడెం. జొన్నగడ్డగూడెం. రాజుపేట .గ్రామాల్లో నిర్వహించినట్లు తెలి పారు 24వ తేదీ సోమవారం రోజు మండలంలోని మిగిలిన గ్రామాలలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులు తెల్ల రేషన్ కార్డు కలిగి సంఘంలో లేని 18 సంవత్స రాలు పూర్తయిన మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## ప్రజా చైతన్యమే కళాకారుల ధ్యేయంగా పనిచేయాలి

### ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్.



**గోవిందరావుపేట, ప్రభాతవార్త. నవంబర్,22:** అణగారిన వర్గాల చైతన్య కోసం కళాకారులు కృషి చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. శనివారం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో, ములుగు డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు గుగ్గిళ్ళ దేవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కల కాసుల కోసం కాదు. కల ప్రజల కోసం ఉపయోగపడాలని అన్నారు. అనేక ఉద్యమాలు కళారూపాల ద్వారానే ఉద్భవించాయని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం కళ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కళాకారులు తమ కళారూపాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క సైదులు, పొదిల్ల చిట్టిబాబు, అంబాల మురళి, నాగరాజు, కవిత, సువర్ణ. రాజు, చిరంజీవి, కృష్ణ బాబు ,దామోదర్, విజయ్ కుమారి, ఐలయ్య , రాజు, రామకృష్ణ , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాత రిజర్వేషన్ తో రొటేషన్ పద్ధతిలో సర్పంచ్ ఎన్నికలు

### ఎంపీడీవో చిలివేరు ప్రవీణ్ కుమార్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం నేడు మండల పరిషత్ కార్యాలయంలో పాత రిజర్వేషన్ కొటేషన్ పద్ధతిలో(154) వార్డ్ సభ్యుల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయిందని ఎంపీడీవో చిలువేరు ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీల పరిధిలోని పలు రాజకీయ నాయకుల ఓటర్ల సమక్షంలో గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల రిజర్వేషన్ చార్టును అమలుపరిచారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రొటేషన్ పద్ధతిని కొనసాగిస్తూ అవసరమైన చోట డ్రా పద్ధతిలో వార్డు సభ్యుల రిజర్వేషన్లు తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మమత, పంచాయతీల కార్యదర్శిలు ఆయా గ్రామ పంచాయతీలు గ్రామాల నుండి హాజరైన రాజకీయ నాయకులు ఓటర్లు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**గుర్రంపోడు (పెద్ద అడిశర్లపల్లి)22 నవంబర్ ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి!! ఆదేశాల మేరకు గుర్రంపోడు మండలంలోని చామలోని బావి గ్రామానికి చెందిన లబ్ధిదారులు రామసాని అండాలు అధ్యక్షులు ఎరుకల శంకర్ గౌడ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. షేక్ చాంద్ పాష, రామసాని మోహన్ రెడ్డి, ముద్దు యాదయ్య, ఇటికాల వెంకటయ్య, మంటిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తి చెడ్డ పార్టీలో ఉన్నది వాస్తవం కాదా

బోడ డిన్న మాజీ కార్పొరేటర్

*నవంబర్ 22. ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనే ఒక మంచి వ్యక్తి చెడ్డ పార్టీలో ఉంది వాస్తవం కాదా ? అని మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అన్నారు. హనుమకొండ డీసీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ బోడ డిన్న మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పై నిన్న మా దళిత సోదరులను రెచ్చగొట్టి మరి పనిగట్టుకుని పంపించిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మీరు నిండు నూరేళ్లు ఇలానే పుట్టిన రోజు వేడుకలో ఇంట్లో కుటుంబంతో జరుపుకోవాలని కోరారు. శుక్రవారం జరిగిన మొత్తం తంతులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉన్నదనే విషయం స్పష్టం అవుతుందన్నారు. నువ్వు విసిరిన సవాల్ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొగుడిలా, మొనగాడిలా స్వీకరించి ఒక్కడే బస్ట్ స్టేషన్ కి వెళ్లి గంటల వ్యవధి ఉన్నాడని స్థానికంగా ఉన్న చిరువ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నరని అన్నారు. మా దళిత సోదరులను నీ అవార్డ్స్ రాజకీయం కోసం వాడుకోవడం సిగ్గుచేటు అని, పదేళ్ల మీ పాలనలో దళిత నేత రాజయ్య ని ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించడానికి గల కారణాలు ఇప్పటికీ చెప్పలేదు అని అన్నారు. రాజయ్య లాంటి వ్యక్తి ఉన్నత స్థాయిలో ఉండకూడదనే ఉద్దేశంతో గద్దెదింపి, మా నాయకులకు మీరు వత్తాసు పలకడం సబబు కాదన్నారు. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ గారంటే మాకు మిక్కిలి గౌరవం, వారి స్వేరో సేవల్లో మేము కూడా భాగస్వామ్యం అయ్యామని, గతంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే గా పోటీచేస్తే ఒక దళితబిడ్డ అసెంబ్లీ కి రావద్దని కుట్రలు పన్నింది బి ఆర్ ఎస్ పార్టీ కదా ? మా వద్ద పూర్తి ఆధారాలున్నాయి. గతంలో దళిత ఉద్యమ నేతలకు



కార్పొరేటర్ టికెట్ ఇవ్వాలంటే డబ్బులు అడిగిన చరిత్ర వినయ్ భాస్కర్ ది అని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ లను డబ్బులు అడిగిన మాట వాస్తవం కదా దమ్ముంటే రా చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేటీఆర్ అహంకారపు రాజకీయా కోరల్లో చిక్కుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని చేస్తుంటే బాదేస్తుంది. మా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ని అన్న మాటల్లో తప్పేముంది. మంచి వ్యక్తి చెడ్డ పార్టీలో ఉన్నారన్నమాట వాస్తవమే కదా? దాస్యం ఇచ్చిన సవాల్ స్వీకరించి మా ఎమ్మెల్యే నాయిని వెళ్లడం వలన జీరో గా నిలిచిన నువ్వు మా దళిత సోదరులకు ఫోన్ లు చేసి రాజయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లను అన్నాడని అపోహలు సృష్టించి పంపింది నువ్వే కదా అని మండిపడ్డారు. ఈ రోజు నీ జన్మదినం సందర్భంగా మరో మారు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతియేటా ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఇంట్లోనే జరుపుకోవాలని కోరుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమన్, డాక్టర్ సెల్ చైర్మన్ శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు ఎం. బి. రాజు, తాళ్లపల్లి రవీందర్, మేరీ, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, సంగీత, సుకన్య, శ్వేత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎం ఎల్ ఎ కడియం

*ధర్మసాగర్ నవంబర్ 22 (ప్రభాతవార్త)*

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల గ్రామంలోని 64 డివిజన్లో శనివారం ఔటర్ రింగ్ రోడ్ నుండి ఉనికి చర్ల వరకు బీటి రోడ్డు పనులకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కడియం కావ్య కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజు పై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉనికిచర్లలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం ఏర్పాటు చేయడం జరిగిందని ఉనీకిచెర్లలో ఇదివరకే ప్రపోజల్లో ఉన్న 20 ఎకరాలలో స్థలంలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం రాబోతుందని ధర్మసాగర్ మండలంలో దేవనూరు ఇనుపరాతి గట్లలో టూరిస్టులకు అన్ని సదుపాయాలు ఉండేట్లుగా సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఫోటో సెండ్ చెయ్ ఈ అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని అన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వరంగల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాడని నిధులు కూడా కాదనకుండా ఇస్తున్నాడని వాటిని సరైన విధానంలో ఉపయోగించుకోవాలి అని అన్నారు.వరంగల్ పట్నానికి అండర్ డ్రైనేజీ సమస్య కూడా తీరుతుందని ఎంపీ కడియం కావ్య అన్నారు. వరంగల్ అభివృద్ధికి కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి కమిషనర్ కమిషనర్ ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. మన స్థానిక కార్పొరేటర్ 64వ డివిజన్ ఆవాల రాధిక రెడ్డి పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నారని ఆమెకు కూడా ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే వరంగల్ ట్రైసిటీ ఆఫ్ మారథాన్2025

క్రెడాయ్ ఆధ్వర్యంలో

ప్రభాతవార్త సుబేదారి



:ఆదివారం రోజు ఉదయం ఐదు గంటలకు క్రీడాయి ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్ 2025 పేరిట ఉమ్మడి నగరం యొక్క వారసత్వం ,కళలను పరిరక్షి ంచి ప్రోత్సహించాలని మోటో తో వరంగల్, హనుమకొండ ,కాజీపేట ట్రైసిటీలను కలుపుతూ 21 కిలోమీటర్లు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి మారథాన్ రన్నర్స్ అందరు పాల్గొని ట్రై సిటీస్ యొక్క గొప్పతనాన్ని తెలియజేసే విధంగా కాళోజీ కళాక్షేత్రం నుండి ప్రారంభించి ఆర్ట్స్ కాలేజ్, కలెక్టరేట్ మీదుగా ఎన్ఐటి ఫాతిమా జంక్షన్ నుండి 100 ఫీట్ రోడ్ మీద గా పిజిఆర్ గార్డెన్ ను కలుపుతూ వడ్డేపల్లి చర్చ్ కేయూ క్రాస్ నుండి నయీమ్ నగర్ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుండి మళ్లీ కాళోజీ కళాక్షేత్రం వద్ద ఈ యొక్క ఆఫ్ మారథాన్ 21 కిలోమీటర్లు పరుగు పందెం పూర్తి చేసిన అథ్లెట్ లకు బహుమతి ప్రధానోత్సవాలతో ఈ కార్యక్రమం ముగింపు పలకనున్నట్లు ఈ ట్రై సిటీస్ ఆఫ్ మార్థాన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు

## ప్రభుత్వ పాఠశాల గొప్పతనం చాటాలి

*కొత్తగూడ, నవంబర్ 22, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం చాటేలా ఉపాధ్యాయుల పనితీరు మార్చుకుని పాఠశాలలను కాపాడుకోవాలని ఎంఈవో గుమ్మడి లక్షి ్మనారాయణ సూచించారు. మండలంలోని ఎదుళ్లపల్లి, బత్తులపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల వ్యక్తిగత శ్రద్ధ తప్పనిసరిగా ఉండాలన్నారు. పాఠ్య ప్రణాళికతో బోధన జరగాలని, పాఠశాల సమయ పాలన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలకు సంబందించిన ప్రతి కార్యక్రమాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎఫ్ ఎల్ ఎస్ ద్వారా మూడవ తరగతి విద్యార్థులను సంసిద్దులను చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ బోధకులుగా గుర్తించిన రంగప్పగుడేం, గోపాలపురం పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సరియా, ఆర్ పీ లు రాము, రాంచందర్, సీ ఆర్ పి లు ఉపేందర్, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఘనంగా దాస్యం జన్మదిన వేడుకలు

*నవంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శనివారం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాస్యం వినయ్ భాస్కర్ మొదట భద్రకాళి అమ్మవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొన్నారు.అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిక్షణకు పాటుపడుదామని, మొక్కలు నాటుదామని పిలుపునిచ్చారు. టీం డీ సభ్యులు ఆర్.కే. నరేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లల కోసం కొనుగోలు చేసిన నోట్బుక్స్, పెన్స్ను దాస్యం వినయ్ భాస్కర్ కి అందజేశారు. పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన టీం డీ సభ్యులను వినయ్ భాస్కర్ అభినందించారు. కాగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ఎదుట కేక్ కటింగ్ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి వేడుకలు చేసుకున్నారు.చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో పులి రజినీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రుద్రేశ్వరుడికి దాస్యం వినయ్ భాస్కర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఓరుగల్లు ప్రజలకు సేవ చేయాలని ప్రార్థనలు చేశారు. దాస్యం వినయ్ భాస్కర్ గోత్ర నాయాలతో అర్చణ, అభిషేకాలు నిర్వహించారు. 5వ డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్ ఆధ్వర్యంలో కొత్తురు జెండా ప్రాంతంలో కేక్ కటింగ్ చేశారు.8వ డివిజన్ నాయకులు పానుగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా లో కేక్ కటింగ్ చేశారు. 29,11వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు భద్రకాళి దేవాలయం ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

*నవంబర్ 22, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:వి సి కె పార్టీ యూత్ విభాగం అంబాల అనిల్ కుమార్ హనుమకొండ ఎం.ఎల్.ఎ క్యాంప్ ఆఫీసులో ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తినడానికి మధ్యాహ్న భోజనం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు పడుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది. విద్యార్థుల సమస్యలు విన్న ఎమ్మెల్యే నాయిని రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే అన్నారు. వెంటనే స్పందించి తప్పకుండా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థుల సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి విసికె పార్టీ యూత్ విభాగం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల అనిల్ కుమార్ తో పాటు పాటు విద్యార్థి నాయకులు కనకం రిషి, మహమ్మద్ అఫ్రోచ్, గణేష్, రాకేష్, రామ్ చరణ్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ పైపుల్లో చెత్తను తొలగించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**పోచమ్మ మైదాన్లో కొనసాగుతున్న పైప్ లైన్ పనులను పరిశీలన**

వరంగల్ సిటీ నవంబర్ 22 ప్రభాతవార్త



అండర్ గ్రౌండ్ లోని పైపులలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ పరిధి డి మార్ట్ ప్రాంతం వద్ద, పోచమ్మ మైదాన్ వద్ద పైప్ లైన్ ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు అదేశించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరంగల్ డీ మార్ట్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ లో ఉన్న పైప్ లలో చెత్త చెదారం పేరుకుపోయిందన్నారు. మురికి నీరు బయటకు వెళ్లలేక రోడ్డు మీద డ్రైనేజీల్లో ప్రవహిస్తు పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్య పరిష్కారం చూపడానికి హైదరాబాద్ నుండి బృందాన్ని పిలిపించి యంత్రాల ద్వారా తొలగింపు చేపడతారని తెలిపారు. పైపుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగిస్తారని దీని వల్ల భవిష్యత్తుల్లో ఇలాంటి పరిస్థితులు తలెత్తవని అన్నారు. అండర్ గ్రౌండ్ లో గల పైపులలో ఉన్న చెత్తను తొలగించడానికి వరంగల్ ప్రాంతం లో దశల వారీగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. దేశాయి పేట ఫిల్టర్ బెడ్ నుండి పోచమ్మ మైదాన్ ప్రాంతంలో తరచుగా లీకేజీ లు ఏర్పడడానికి 1950 సంవత్సరం లో వేసిన పైప్ లైన్ కారణమని, ఒకచోట లీకేజీ అరికట్టగానే ఇదే ప్రాంతంలో మరో లీకేజీ లు ఏర్పడుతున్నాయని ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి కొత్త పైప్ లైన్ వేయడం జరుగుతుందని అన్నారు. దీని వల్ల ఈ ప్రాంతం లో లీకేజీ ల సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ డిఈ సతీష్ ఏఈ లు హబీబ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## 150ఏళ్ళు వందేమాతరంకు సామూహిక వందేమాతరం

**బీజేపీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ**

వరంగల్ సిటీ నవంబర్ 22 ప్రభాతవార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ మండల పరిధిలో శనివారం స్థానిక కంటెస్టెడ్ కార్పొరేటర్ ఆడెపు సృజన వెంకటేష్ ఆధ్వర్యంలో శివనగర్ మండల బిజెపి అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన 36వ డివిజన్ లో చింతల్ పోచమ్మ గుడి వద్ద సామూహిక వందేమాతరం ఆలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మేయర్ డా టి. రాజేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు సామూహిక వందేమాతరం ఆలాపన చేయడం జరిగిందని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం గేయం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. బంకిమ్ చంద్ర చట్టర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు, తరతరాలను దేశ ప్రేమతో ప్రేరేపించిందని ఉద్ఘాటించారు. వందేమాతరం మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాళ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బిజెపి నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాస్, కొంత సంగీత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్

వరంగల్ సిటీ నవంబర్22 ప్రభాతవార్త



నగరంలోని ఉర్సు గుట్ట ప్రాంతాల్లోని ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ శనివారంమధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న ఆస్తుల రిజిస్ట్రేషన్,స్టాంప్ డ్యూటీ వసూలు మరియు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు.సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.రిజిస్ట్రేషన్ పత్రాలు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు.అనంతరంవారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రికార్డులను ఆన్లైన్ చేయాలని సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించినట్లు డీఆర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.తనిఖీలు జరుగుతుండగా ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ వెంకట్ లాల్ మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ఉన్నతి ఆర్గనైజేషన్తో ఆర్ట్స్ కాలేజీ ఎంఓయు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త :

ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో బెంగళూరు ఆధారిత ఉన్నతి, ఇన్ఫోసిస్తో సహా అనేక కంపెనీలతో డైరెక్ట్గా టైయాప్ కలిగి ఉన్న ఆర్గనైజేషన్తో శనివారం మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ఒక సంవత్సరానికి గాను చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈఎంఓ యుతో ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్తోపాటు ఇంకా అనేక కంపెనీలతో డైరెక్ట్గా ట్రెనింగ్ పొందడం కాకుండా రిక్రూట్మెంట్ అయ్యే అవకాశం కలుగుతుంది. ఉన్నతి ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ అండ్ ట్రైనర్ రఘువర్మ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ట్రెనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.జితేందర్, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సభ్యులు అజ్మీర రాజేష్ పాల్గొన్నారు.




## 24నుండి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు..!

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2025–26 విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరంలో బి.ఎ., బి.కాం., బి.ఎస్.సి. చదువుకుంటున్న విద్యార్థుల మొదటి సెమిస్టర్ డిగ్రీ పరీక్షలు ఈనెల 24వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించబడనున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరుగనున్నాయి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తీసుకొని, పరీక్ష సమయానికి ముందుగానే కళాశాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల్లో ఏ విధమైన అక్రమాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక స్క్వాడ్ను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులందరూ పరీక్షలను క్రమశిక్షణతో, నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో రాయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## వాగ్దేవి కాలేజీలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త :




వాగ్దేవి కళాశాలలో 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిత్తశుద్ధి, కరుణ, కర్తవ్యంతో పేషంట్ కౌన్సిలింగ్ తీసుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడం కోసం సేఫ్టీ మెడికేషన్ ఔషధ జ్ఞానంతో కూడిన సేవలను అందించాలని తెలిపారు. విశిష్ట అతిథి ప్రొఫెసర్ వై. నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫార్మసిస్టులు వ్యాక్సిన్స్ పట్ల అవగాహన తో ప్రజలకు వాటిపైన అపోహలను తొలగించాలన్నారు. ఈ ఫార్మసీ వారోత్సవాలు ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహించినందుకు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ సి.హెచ్ దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట వాహిని దేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డిలను నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఫార్మసీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి**

వరంగల్ సిటీ నవంబర్22 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఎఐసిటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని ఉత్తర్వులు జారి చేశారు. దానికి వ్యతిరేకంగా ఏఐసీటియు జిల్లా కమిటీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను,హక్కులను సాధించుకుంటే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది అన్నారు. అంతే కాకుండా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తూ కార్పొరేట్ శక్తులకు యజమానులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను చేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసిందన్నారు. ఇలా కార్మిక హక్కులను కాల రాస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏ ఐ సి టి యు జిల్లా నాయకులు ఎగ్గని మల్లికార్జున్, ఎగ్గని బాబు, రామస్వామి, శివకుమార్, అడువ యాదగిరి, సోమయ్య, సారంగపాణి, కొమురయ్య, నాగార్జున, శ్యాంసుందర్, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జనగామ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :

నేడు(ఆదివారం ) నిర్వహించే ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్షిప్) పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాలుగు పరీక్షాకేంద్రాలు జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ధర్మకంచలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికల)లో పరీక్షలు నిర్వహించినట్లు, మొత్తం 729మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం




12.30గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కోసం అవసరమైన పర్యవేక్షణ సిబ్బంది, తాగునీటి సదుపాయం, ఫర్నిచర్, భద్రతా ఏర్పాట్లు, వైద్య సహాయాన్ని పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా పరీక్షల నిర్వహణ సహాయ అధికారి ఏసీజీటీ టి.రవికుమార్ పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు, సన్నాహాలు, లాజిస్టిక్స్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించినట్లు తెలిపారు.

**- విద్యార్థులకు ముఖ్యసూచనలు..:**

పరీక్షా కేంద్రానికి 30నిముషాల ముందుగా తప్పనిసరిగా హాజరుకావాలని, అలాగే అడ్మిట్‌కార్డు, పరీక్ష ప్యాడ్, బాల్ పాయింట్ పెన్ మాత్రమే వెంట తీసుకరావాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధితమని తెలిపారు.

పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్నివిభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## వందేమాతరం గీతాలాపన

తరిగొప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త :



వందేమాతరం గేయం150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల యందు విద్యార్థులచే సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ముఖ్య అతిథిగాపార్టీ జిల్లా నాయకుడు బల్ల శ్రీనివాస్ పాల్గొని వందేమాతరం యొక్క విశిష్టతను గొప్పతనాన్ని వివరిస్తూ భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతర గేయం దేశభక్తి, దేశ ఐక్యతకు ప్రతీకఅని, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడంకోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని, ఇంతటి స్ఫూర్తి వంతమైన రణనినాదం వందేమాతరం గేయంఅన్నారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్, ఏడెల్లి రాం నరసింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్ని రాజు, చిలువేరి వెంకటేష్, రమేష్, రాజకుమార్, నాగభూషణం, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందచేత

నర్మెట, నవంబరు 22 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని లోక్యా తండాకు చెందిన భూక్య వెంకన్న భూక్య సుమిత్ర చిన్నతనంలోని తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారారు. ఈ క్రమంలో ఉమ్మడి మచ్చు పహాడ్ గ్రామపంచాయతీ యూత్ తండావాసులు వారికి అండగా నిలిచారు. శనివారం యూత్ సభ్యులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేయగా స్వేరోస్ ఇంటర్నేషనల్ మేడ్చల్ జిల్లా నాయకులు కొంపెల్లి రఘు చెరువుతో వాసవి ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ రమేష్ వైస్ చైర్మన్ నూకల బాల్‌రెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. గతంలో వీరి ఇంటి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన తండావాసులు సుమిత్ర పెళ్లి విషయంలో సైతం ముందుంటామని హామీ ఇచ్చారు. యూత్ సభ్యులు కొంపెల్లి అంబేడ్కర్, గుండేటి రామచందర్, గొల్లపల్లి రాజు, కేలోత్ రమేష్, స్వేరోస్ జిల్లా కార్యదర్శి కొంపల్లి అశోక్, సభ్యులు లింగాల ప్రశాంత్, దేవిసింగ్, సాయి దేవా, స్వరూప, కళ్యాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ముద్ర యోజన పథకంపై అవగాహన సదస్సు

జనగామ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :



ప్రధానమంత్రి ముద్ర యోజన పథకంను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువత, మహిళలు, చిన్నవ్యాపారులు వినియోగించుకోవాలని జల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ శివకృష్ణ సూచించారు. జనగామ జిల్లాకేంద్రంలో శనివారం జిల్లా పరిశ్రమల కేంద్రం జనగామ, ఇంట్రెప్రెనెర్షిప్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ముద్ర యోజన పథకంపై ఒక్కరోజు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ శివకృష్ణ పాల్గొని ముద్రయోజన ప్రాధాన్యత, లక్ష్యాలు, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం శిక్షకుడు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన చిన్న, సూక్ష్మ వ్యాపారులకోసం రూపొందించిన అత్యంత ప్రయోజనకరమైన పథకం అని తెలిపారు. లీడ్ డ్రిస్టిక్ట్ మేనేజర్ మూర్తి ముద్రయోజన పథకం శిశు, కిశోర, తరుణ్ విభాగాల్లో రుణాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, ప్రాసెస్, బ్యాంకుల పాత్రను పేర్కొంటూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత, మహిళలు, చిన్నవ్యాపారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని, స్వయం ఉపాధిని ప్రోత్సహించడంలో ఈ యోజన కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఇంటిప్రెనెర్షిప్ డెవలప్మెంట్ సెంటర్ మేనేజర్ చీటూరి సతీష్, అసిస్టెంట్ మేనేజర్ వి.ఫిలిప్ ఔత్సాహిక యువత, చిన్నవ్యాపారులు పాల్గొన్నారు.

## రణభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నర్మెట, నవంబరు 22 ప్రభాతవార్త :



ఈనెల 28న సూర్యాపేటలో తలపెట్టిన గీతన్నల రణభేరిని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండలశాఖ అధ్యక్షుడు మూల కిరణ్ ప్రధాన కార్యదర్శి గోపగోని సుదర్శన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నర్మెటలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. గీతన్నలు తమ హక్కులకై సంఘటితంగా పోరాటం చేయాలని, ఈ దిశగా ప్రతీఒక్కరు సూర్యాపేట రణభేరికి తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా, మండల నాయకులు గోపగోని యాదగిరి, గొల్లపల్లి మురళి, గోపగోని శ్రీధర్, రామ్ నర్సయ్య, మోహన్, భాస్కర్, ప్రభాకర్, రజనీకాంత్, వీరస్వామి, రాకేష్, కనకరాజు, స్వామి, ముకుందం వెంకటేష్, శ్రీనివాస్, మనోహర్, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, విక్రం, వేణు, యాదగిరి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మకుంట తుదిదశ పనులను సమీక్షించిన అదనపు కలెక్టర్

జనగామ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :



జనగామ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి చేస్తున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి తుదిదశ పనులు నాణ్యతాపరంగా రాజీపడకుండా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా బతుకమ్మ కుంట అభివృద్ధి ప్రజలకు విశ్రాంతి, వినోదంతోపాటు అందమైన పర్యావరణాన్ని అందించేందుకు తోడ్పడుతుందని, మున్సిపాలిటీ స్థాయి పర్యావరణ అభివృద్ధికి ఇది ముఖ్యమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. జనగామ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, ఏఈలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్‌తో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి

జనగామ కల్చరల్, నవంబరు 22 ప్రభాతవార్త :

విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఉపయోగకరంగా ఉంటుందని, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని జీసీడీఓ గౌసియాబేగం అన్నారు. శనివారం కేజీబీవీ జనగామలో ఎన్ఎస్ఎస్ ఏడురోజుల ప్రత్యేక శిబిరం కార్యక్రమానిన పురస్కరించుకుని మొదటిరోజు ప్రారంభోత్సవాన్ని జీసీడీఓ గౌసియాబేగం, ఏఎంఓ బి.శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం జీసీడీఓ గౌసియాబేగం మాట్లాడుతూ పిల్లలకు ఎన్ఎస్ఎస్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లో సహాయ సహకారాలు అందించుకునే దృక్పథం పోటీతత్వం పెరుగుతుందన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జానీ నాయక్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ భారత యువతలో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమం విద్యార్థులు గ్రామాభివృద్ధి స్వచ్ఛత ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజంపట్ల తమపాత్ర నిలబెట్టుకునేలా చేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి మన కేజీబీవీ లో ఈ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ప్రారంభించినందుకు ఉపాధ్యాయ బృందంతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్) భారత యువతలో సేవాభావం, సామాజిక బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమం విద్యార్థులు గ్రామాభివృద్ధి, స్వచ్ఛత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజం పట్ల తమ పాత్రను నిలబెట్టుకునేలా చేస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ అడ్వైజర్ మేంబర్ అట్ల రాజు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రారంభించడం వల్ల కేజీబీవీలు ఇంకా పేరు ప్రతిష్టలు పొందుతాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ జానీనాయక్, ఎన్ఎస్ఎస్ అడ్వయిజరి కమిటీ మెంబర్ అట్లరాజు, స్పెషల్ ఆఫీసర్లు డి.రాణి, ఎస్.మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దోపిడిని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం సరికాదు

**-ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి**

నల్లబెల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, కేవలం ఫీజుల దోపిడిని ధ్యేయంగా పెట్టుకున్న కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ దోపిడీకి విద్యార్థి సంఘాల నేతలు అడ్డుగా ఉన్నారని, ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు, పోలీసులతో మీలాఖత్ అయి అక్రమంగా అరెస్టు చేయడం, విద్యార్థి నేతలపై చేయి చేసుకోవడం సరైన తీరు కాదని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. శనివారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని, నిబంధనలు పాటించని విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వామపక్ష విద్యార్థి నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం అప్రజా స్వామికం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు వందలాది స్కూల్లు ఒకే బ్రాంచ్‌తో రెండు మూడు స్కూల్స్ నడుపుతున్నారని వారి మీద చర్యలు తీసుకోవాలని విద్యాధికారులకు ఎన్నిసార్లు



విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. ముడుపులు అందుకున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోగా ,ప్రశ్నించిన విద్యార్థి నేతలపై దాడులు చేస్తూ తమ దోపిడిని మరింత తీవ్రతరం చేస్తున్నారన్నారు. ఈ తీరును ఎంసిపిఐ(యు) పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలకు చోటు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు చేసే ఉద్యమాలకు తమ పార్టీ అండగా నిలుస్తుంది అన్నారు.

# నర్సంపేట వార్త

## ఆదర్శ ఉద్యోగులను అభినందించిన డిపో మేనేజర్

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ్మ చేతుల మీదుగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబర్చి డిపో ఆధాయానికి కృషి చేస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి సంస్థకి, డిపోకి మంచిపేరు తీసుకురాగలరని కోరారు. డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవంలో బహుజనులు పాల్గొనాలి

నల్లబెల్లి, నవంబర్ 22,ప్రభాతవార్త



రాజ్యాంగ పరిషత్తు ద్వారా అంబేద్కర్ నాయకత్వాన ఏర్పడిన రాజ్యాంగ రచనా కమిటీ రచించిన రాజ్యాంగాన్ని నవంబర్ 26-1949 రాజ్యాంగ సభ ఆమోదించిన రోజు అనీ కుమారస్వామి అన్నారు. మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి అధ్యక్షతన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నంలతో కలిసి మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో సమానత్వం కోసం వ్రాసుకొన్న రాజ్యాంగం యొక్క మౌళిక సూత్రాలను అనుసరించి పాలన చేయవలసిన పాలకులు, రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు పాటించకుండా, రాజ్యాంగం యొక్క సూత్రాలు, విలువలు ప్రజలకు తెలియచేయకుండా, సంక్షేమం పేరుతో ఓట్ల తాయిలాలు మాత్రమే అందిస్తూ ఎస్సీ, ఎస్టీ బీసీలైన ఉత్పత్తి వర్గాలు, కులాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా చేస్తున్నారన్నారు. బట్టు సాంబయ్య, కోర్నేలు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. మనుగొండ సూర్య పవన్ ,కనకం భరద్వాజలు పాల్గొన్నారు

## నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే

నర్సంపేట,నవంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని నర్సంపేట 4 అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లా భారతి ఆధ్వర్యంలో శనివారం ఈసీసీఈ డే నిర్వహించారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే నిర్వహించి ప్రీ స్కూల్ కార్యక్రమాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నల్లా భారతి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆట పాటల అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ను అందిస్తున్నామని, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ గౌసియా, ఆయా సునీత, ప్రీ స్కూల్ పిల్లల పేరెంట్స్ శ్రీకళ, కవిత, శ్రీలత, అనూష, స్పందన, మానస, సుష్మిత, ఆసిఫా, సాజియా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆర్థిక చేయూత:ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మహిళలకు ఆర్థిక చేయూత లభించిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి, పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ అనంతరం మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష ్యం అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో చీరలు పంపిణీ మొట్టమొదట చెన్నారావుపేట మండలంలో ఎంపిక చేశామన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తాసిల్దార్ అబిద్ అలీ, ఏపిఎం తిలక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం గ్రామాల ఇన్చార్జి సాదు నర్సింగరావు అన్నారు. మండలంలోని అక్కల్ చేడ గ్రామంలో కన్వీనింగ్ ఇన్చార్జి నర్మేట యాదగిరి అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్నారు. ఐక్యతను చాటుకుంటూ రిజర్వేషన్ల పెంపునకు కృషి చేయాలి అన్నారు. కాగా గ్రామ అంబేద్కర్ సంఘం కన్వీనర్ కో కన్వీనర్ పడిదం రాజేందర్ ఒంటరి అశోక్ లాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యుడు మంచాల హరీష్, పడిదం శోభన్, ఒంటరి రాములు, ఒంటరి రాజు, బాబు కొత్త, ఎల్లయ్య పడిదం, ప్రవీణ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నర్సంపేట, నవంబర్ 22,ప్రభాతవార్త



మండలంలోని లక్నేపల్లి గ్ర్రామలో మహిళాసంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి, రవికుమార్, అయిలోని, అశోక్, కత్తి రాజు, కత్తి వేణు విక్రమ్, ప్రభుత్వ అధికారులు మహిళా సంఘం నాయకురాల్లు, రైతులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, నవంబర్ 22, ప్రభాతవార్త

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని ప్రాంతీయ వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త కే మానస అన్నారు. శనివారం మండల కేంద్రంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, విత్తన శుద్ధి చేసి విత్తితే అధిక దిగుబడులు వస్తాయని, రసాయనిక ఎరువులు పురుగుల మందుల వాడకం తగ్గించాలన్నారు. పలు అంశాలపై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్, విస్తరణ అధికారి హనుమంతు, రైతులు పాల్గొన్నారు.



# కలక్టరేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత...!?

**-మున్సిపల్ కార్మికుడు అనుమానస్పద మృతి..!**

**-కార్మికుడి మృతికి మున్సిపల్ అధికారులే కారణమంటూ మృతుడి బంధువుల ఆరోపణ..**

**-సానిటరీ ఇన్స్‌పెక్టర్ నవీన్, జవాన్ ప్రశాంత్‌లను చితకబాదిన బాధితులు..!**

**-స్వల్ప లాఠీఛార్జ్ నిర్వహించిన పోలీసు అధికారులు**





భూపాలపల్లి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి పట్టణంలోని సీఆర్ నగర్ కాలనీకి చెందిన బొల్లి రాజయ్య (48) అనే వ్యక్తి భూపాలపల్లి మునిసిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. రోజువారి విధుల్లో భాగంగా ఆయన శనివారం విధులకు హాజరయ్యాడు. ఈ క్రమంలో పనుల అప్పగింతలో భాగంగా పలువురు కార్మికులకు సానిటరీ ఇన్స్‌పెక్టర్ చెట్లు కొట్టే పనులను అప్పగించగా కృష్ణకాలనీలోని మసీదు సమీపానికి పనిలోకి బొల్లి రాజయ్య సైతం వెళ్లాడు. తోటి కార్మికులతో కలిసి పనిలో నిమగ్నమైన ఆయన ఉన్నట్టుండి కుప్పకూలిపోయి కిందపడిపోయాడు. కొద్దిసేపటికే గమనించిన రాజయ్యను మందలించిన తోటి కార్మికులు అతను ఉలుకుపలుకు లేక పోవడంతో ఆందోళన చెంది మునిసిపాలిటీ వాహనంలోనే వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించగా రాజయ్య అప్పటికే మృతి చెందాడు. గుండె పోటుతో ఆకస్మికంగా రాజయ్య మృత్యువాత పడి ఉంటాడని అందరు భావించారు. అయితే రాజయ్య మృతికి సానిటరీ ఇన్స్‌పెక్టర్ తీరేనంటూ కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు ఆరోపించారు. అనారోగ్యంగా ఉన్నప్పటికి తప్పనిసరిగా విధులకు రావాలని, పనులు చేయాలని చెప్పడంతోనే రాజయ్య విధులకు వచ్చినట్లు కుటుంబీకులు, తోటి కార్మికులు చెప్పుకొచ్చారు. దీంతో వంద పడకల ఆసుపత్రిలో మృతదేహం వద్ద ఉన్న సానిటరీ ఇన్స్‌పెక్టర్ నవీన్, జవాన్ ప్రశాంత్‌లను చితకబాదారు. దీంతో వారు ఠాణాకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తరువాత కుటుంబీకులు మృతదేహాన్ని నేరుగా కలెక్టరేట్ కార్యాలయంలోని హాలుకు తీసుకెళ్లి ఆందోళనకు దిగారు. దీంతో విషయం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్రావు, సీఐలు నరేష్ కుమార్, కరుణాకర్ రావులు అక్కడకు చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయినప్పటికి వారు వినకపోవడంతో స్వల్ప లాఠీచార్జీతో బలవంతంగా మృతదేహాన్ని, నిరసనకారులను పోలీసు వాహనంలో కలెక్టరేట్ నుండి బయటకు తరలించారు. అనంతరం పలువురు నేతలు కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.




## మీసేవ సెంటర్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్**

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త:



మండలంలోని గిద్ద ముత్తారం, అందుకు తండా గ్రామాలలో మీసేవ కేంద్రాల ఏర్పాటు కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ అన్నారు. అభ్యర్థులు స్థానిక మండలానికి చెందినవారై ఉండాలని, కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్స్ చేసినవారు అర్హులని, అలాగే గ్రాడ్యుయేషన్ ఆపై విద్యార్హతలు ఉండాలని పేర్కొన్నారు. 21 నుండి 44 ఏళ్ల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఈనెల 24 నుంచి డిసెంబర్ 1 నాటికి అర్హులైన అభ్యర్థులు తహసిల్దార్ కార్యాలయంలో అర్హత పత్రాల జిరాక్స్ కాపీలను అందజేయాలని తెలిపారు. పరీక్ష, మౌఖిక పరీక్షల తేదీలు తర్వాత ప్రకటిస్తామని చెప్పారు. అర్హులైన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన అబ్బెంగుల రవీందర్ ( 40) అనే రైతు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన అబ్బెంగుల రవీందర్ గత రెండేళ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. భార్య శ్రీలత అనారోగ్యం బారిన పడింది. దీనికి తోడు పంట దిగుబడి రాక చేసిన అప్పులు తీర్చలేక, మానసిక వేదనకు గురైన రవీందర్ నవంబర్ 7న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం హనుమకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 హేమలత తెలిపారు.

## శాస్త్రీయ పద్ధతిలో తేనే టీగల పెంపకం ఉత్తమం

**-ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి**

కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త



కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య ఆధ్వర్యంలో తేనేటీగల పెంపకం శిక్షణ తరగతులలో భాగంగా శనివారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయ మార్గాలను ఎంచుకోవాలని, అందులో భాగంగా తేనేటీగల పెంపకం అనేది చాలా ఉత్తమము అని అన్నారు. అలాగే శాస్త్రీయ పద్ధతిలో పెంపకం ద్వారా స్థిరమైన ఆదాయ వనరుగా ఉంటుందని రైతులకు సూచించారు. అలాగే తేనేటీగల పెంపకం నిర్వహణకు అయ్యే ఖర్చు కూడా ఎన్‌బిబి ద్వారా సబ్సిడీ పొందే అవకాశం ఉంటుందని రైతులకు సూచన చేసారు. ఎన్‌బిబి సహకారంతో శిక్షణ ఇస్తున్న సంజన, సిబ్బందినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, పంతకాని సమ్మయ్య, మారపాక రాజేంద్ర ప్రసాద్, వెంకయ్య, ఖలీల్ పాషా, శిక్షణ నిర్వహకులు సంజన, రఘు, ఎన్‌బిబి సిబ్బంది జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జెడ్పిహెస్ గుంటూర్‌పల్లి విద్యార్థి ఎంపిక

పర్వతగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త



ఇటీవల నవంబర్ 18న వరంగల్ ఓ సిటీ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పర్వతగిరి మండలంలోని గుంటూరుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బానోతు దీపిక 9వ తరగతి విద్యార్థిని అత్యున్నత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల పిఈటి మన్నెం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పోటీలు పెద్దపల్లి జిల్లా నంది మేడారం లో నవంబర్ 26 నుండి 28 వరకు జరిగే పోటీలలో పాల్గొంటుంది. ఇట్టి కార్యక్రమంలో పిఈటి మన్నెం వెంకటేశ్వర్లు, హెచ్ఎం సరళ, మరియు ఉపాధ్యాయులు సాంబయ్య, ఆనంద మోహన్ రావు, ఎన్ సాయిరాం, బొల్లం రాజు, రాజేంద్రప్రసాదు, గోపాల్ రావు, సత్యనారాయణ, రాధిక పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**అంబేద్కర్ యువజన సంఘం**

**రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య**

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త :



నవంబర్ 26న 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పాటు లికించబడిందని చెప్పారు. లిఖితపూర్వక రాజ్యాంగాన్ని ఆమోదించడం కోసం రాజ్యాంగ కమిటీ ఆమోదింపజేసిన రోజుగా నవంబర్ 26 గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సబండ వర్గాల ప్రజలు, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ మహిళలతో పాటు అందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ గ్రామాన అందరు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి సభలు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా కళాశాలలో, పాఠశాలల్లో భారత రాజ్యాంగ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించాలని కోరారు.

## కేయూలో వినయభాస్కర్ జన్మదిన వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ నాయకులు బొల్లికొండ వీరేందర్, కత్తెరపెల్లి దామోదర్, మాచర్ల శరత్ చంద్ర, కేయూ ఇంచార్జ్ జెట్టి రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు దాస్యం వినయ భాస్కర్ అని, తెలంగాణ ఉద్యమ సమయంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రవి, సంగని సూర్య కిరణ్, ఆరూరి రంజిత్, రాకేష్ యాదవ్, గొల్లపల్లి వీరస్వామి, తిరుపతి, ప్రశాంత్, అనిల్, రాజేష్, రాజేష్, స్నేహిత్, బుర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరెలు, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**బయ్యారం,నవంబర్22,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డ్వాగ్రా గ్రూపు మహిళలకు చీరెలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరుపన సారెపెట్టి గౌరవించేందుకు ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 2034నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే



సంకల్పంతో ప్రభుత్వం ముందకు సాగుతుందన్నారు. మండలంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 29మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి అందజేయడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తహాశీల్దారు నాగరాజు, ఎస్సై మైబూబి, వెలుగు ఏపిఎం తిరుమల్‌సింగ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్,మంగిలాల్, లక్ష్మి, బాబా, నర్సయ్య, స్వప్న, వీరారెడ్డి, అలీ, వర్షిత, లక్ష్మి, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,నవంబర్22,ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తపేట -గంధంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సొసైటి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఏవో రాజు, తహాశీల్దారు నాగరాజు, జిల్లాపార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లతో కలసి ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అఖిల్, అన్నపూర్ణ, రామ్మూర్తి, వీరభద్రం, నాని, శ్రీను, బాలు, సత్యం వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకావోద్దు

**గార్ల,నవంబర్22,ప్రభాతవార్త:**



విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చాంప్లా అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్, టెలిమానస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వార్షిక పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో రెగ్యులర్‌కు కళాశాలకు హాజరు కావాలన్నారు. టెలిమానస్ ప్రొగ్రాంలో భాగంగా ప్రసాద్‌రావు ప్రసంగి ంచారు. అదేవిధంగా జోగ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలకు సన్నధం కావాలన్నారు. వేముల రవీందర్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సోమన్న, సత్యనారాయణ, రాంబాబు, రాకేష్, వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలివేయాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్22,ప్రభాతవార్త:**



అమాయక ఆదివాసిలను, మావోయిస్టులను పట్టుకొని చంపే ఆపరేషన్ కగార్, బూటకపు ఎన్‌కౌంటర్‌లను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మండల వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ ప్రజాఫ్రంట్ బాధ్యులు కిషన్‌నాయక్‌తో కలసి మాట్లాడుతూ దేశంలోనే అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు దొచిపెట్టడం కోసమే మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ, అమిత్‌షాలు మానవత్వం లేకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మోడీ, అమిత్‌షా అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, మేధావులకు, యువతరానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగన్న, చారి, హరీష్, పాపయ్య, ముత్తయ్య, సునిత, యాకుబ్, బావ్‌సింగ్, శ్రీను, షాబుద్దిన్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ కృషితోనే ఐక్యత

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



సర్దార్ వల్లభాయ్ కృషితోనే దేశంలో నేటికి ఐక్యత ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసి సర్దార్ -150యూనిటీమార్చ్‌ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌తో కలసి ప్రారంభించారు. ఈ మార్చ్‌ని ఎన్‌టిఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విడివిడిగా ఉన్న భారతదేశ సమాజాన్ని ఏకతాటిపై తీసుకొచ్చిన మహనీయుడు వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. వారు అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడువాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. దేశంలో స్వేచ్ఛకోసం పరితపించే వారని, ఎన్ని భాషలు మాట్లాడినా మనమందరం ఒక్కటేనని చాటిచెప్పారన్నారు. ప్రజలు వారి ఆశయ సాధనకై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, అన్వేష్, దేవిలాల్, జ్యోతి, మధార్, రాజేశ్వర్, రాజేశ్వర్‌రావు, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, సభ్యులు సతీష్, పూర్ణచందర్, ప్రేమ్‌రాయుడు, వాలంటీర్లు వీరన్న, సురేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అదిగమిస్తేనే గొప్ప జీవితం

**మహబూబాబాద్ టౌన్,నవంబర్22,ప్రభాతవార్త:** ఒత్తిడిని అదిగమిస్తేనే గొప్ప జీవితాన్ని పొందవచ్చని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రినిపల్, మాస్టర్ ట్రైనర్ రావుల యాదగిరిలు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు లోనవుతున్నారని, చదివిన విషయాన్ని కూడా రాయలేక డ్రాప్ అవుట్‌గా మారుతున్నారని అన్నారు. వ్యక్తి జీవితంలో మార్పు సహజమేనని, మనలో జరిగే ఒత్తిడినిలను అదిగమించినప్పుడే గొప్ప స్థితికి ఎదుగుతామని అన్నారు. ప్రతిరోజు మనిషి దాదాపు 60వేల ఆలోచనలు తెచ్చుకుంటాడని అందులో అవసరమైనవి ఉపయోగించుకొని అనవసరమైనవరి వదిలేయాలని ఈ ప్రక్రియనే క్లీనింగ్ ఆఫ్ బాడీ అంటారని తెలిపారు. స్వాతి, శ్రీనివాస్, శ్రీను, సాదిక్‌అలీ, కుమార్, పర్వీన్‌బేగం, రవికిరణ్, రియాజ్, సురేందర్, నవీన్, కిరణ్‌కుమార్, భార్గవి, సరిత, స్వరూప, సృజన, పూర్ణిమ, శ్రావణ్‌కుమార్, రవి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బావ్‌సింగ్‌కు విప్లవ జోహార్లు

**బయ్యారం,నవంబర్22,ప్రభాతవార్త:**



కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన భూక్య బావ్‌సింగ్‌కు విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా నాయకులు యాకన్న తెలిపారు. శనివారం మండలంలోని చొక్లతండాలో రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించిన భావ్‌సింగ్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి దొరన్న, ఎర్రన్నలతో పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో నిస్వార్థంగా పాల్గొని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తన చివర శ్వాస వరకు ఎర్రజెండా నీడలో నిలబడ్డారని, అతని మరణం పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం, చింతా వెంకన్న, వెంకన్న, రాకేష్, తిరుమలేష్, ఐలయ్య, రాందాస్, రమేష్, బిక్షం, మధు, భక్ష, శివ, బాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**గార్ల,నవంబర్22,ప్రభాతవార్త:**



ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి, పెండింగ్ డిఏలను వెంటనే చెల్లించాలని టిఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరునాయక్ కోరారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చట్టాన్ని సవరించి ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సి అమలు చేయాలని, పెండిగ్ డిఏలను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని భాష పండితులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలని, గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్మీడియెట్ విద్యను అందించాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, డిఎస్సి-2008కాంట్రాక్టు ఉపాధ్యాయులకు ఐఎఫ్ఎంఎస్ ఆధార్ అప్‌డేట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివనాయక్, వీరు, సర్దార్, ప్రసాద్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రమేష్, శ్రీను, కుటుంబ రావు, రాము, శ్రీను, రమేష్, బాలు, భాస్కర్, కస్నా, వీరమ్మ, శాంతకుమారి, చిట్టి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్,నవంబర్22,ప్రభాతవార్త:**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ నెల 28న నిర్వహించే ఉద్యోగుల సమస్యల సాధన సభను జయప్రదం చేయాలని జిల్లా జెఎసి చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ కోరారు. శనివారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సభ విజయవంతంపై దిశానిర్ధేశం చేశారు. మైస రోహిత్, కొప్పు ప్రసాద్, సునిల్, మరియన్న, రాజేంద్రప్రసాద్, జ్యోతి, దక్షిణమూర్తి, పవన్‌శర్మ, సిభంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమిపూజ

### జి.పి భూమి స్థలదాతలకు సన్మానం

నెల్లికుదురు,నవంబర్ 22,ప్రభాతవార్త



మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలో రూ.20లక్షలతో ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కొరకు శనివారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామనాయకులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి మాట్లాడుతూ...గ్రామపంచాయతీ నిర్మాణానికి గ్రామానికి చెందిన పెద్దలు సొంటిరెడ్డి మల్లారెడ్డి,సొంటిరెడ్డి బుచ్చిరెడ్డి,సొంటిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, సొంటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,సొంటిరెడ్డి నారాయణరెడ్డిలు గ్రామ అభివృద్ధికి సహకరించి పెద్దమనస్సుతో 3గుంటల భూమిని ఉచితంగా గ్రామపంచాయతీ నిర్మాణం కొరకు ఇవ్వడంతో వారి కుటుంబానికి పార్వతమ్మగూడెం ప్రజలపక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక తహశీల్దార్ నరేష్‌తోపాటు గ్రామప్రజల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించామన్నారు.గామానికి వారు చేసిన భూధానం ప్రజల్లో హృదయాల్లో కలకాలం గుర్తుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకటరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,ఎదెళ్ళ వెంకటరెడ్డి,మట్ట యాకుబ్‌రెడ్డి,మట్ట వెంకటరెడ్డి,తోట యాకయ్య,మట్ట నర్సింహారెడ్డి,నిదానపల్లి ప్రవీణ్,ఆకుల ఎల్లయ్య,మట్ట వెంకట్రాం నర్సయ్య,దేవేందర్ నాయక్‌తదితరులు పాల్గొన్నారు.

## జానకిపురం మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

ధర్మసాగర్ నవంబర్ 22 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మసాగర్ మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కడియం కావ్య హనుమకొండ జిల్లా కలెక్టర్ చేతిలో మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జానకిపురం గ్రామానికి చెందిన భారతి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు రాజారపు శైలజ సి ఏ కవిత ఇందిరమ్మ చీరలను స్థానిక ఎమ్మెల్యే కడియం ఎంపీ కడియం కావ్య కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేయడం ఆనందదాయకమైన విషయమని ప్రభుత్వానికి మేము కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని జానకిపురం గ్రామంలో 30 గ్రామైక్య సంఘాలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఈ చీరలను సోమవారం అనగా 24వ తేదీన మహిళా సంఘాల సభ్యులకు గ్రామంలో పంచి పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జానకిపురం గ్రామ ఐక్య సంఘాలకు చెందిన మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని ఎమ్మెల్యేకు వినతి

నరసింహుల పేట నవంబర్ 22 ప్రభాతవార్త

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని



కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయకుడిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ముఖ్య సలహాదారుడు సమ్మయ్య గౌడ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు నరసింహులపేట మండల అధ్యక్షుడు బానోతులాలు వెంకన్న సాయి కృష్ణ సతీష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు సాధించాలంటే సమరశీల పోరాలకు సిద్ధంగా ఉండాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

నరసింహుల పేట నవంబర్ 22 ప్రభాతవార్త



కార్మికులు తమ హక్కులు సాధించాలంటే ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిఐటియు మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గంపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్నారని ప్రభుత్వం కార్మికుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని కార్మికుల కావలసిన అన్ని సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కార సాధన కోసం పోరాటం చేస్తామని దీనికి కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎండి ఉస్మాన్ సమ్మెట లలిత కోడి సంపత్ మిడతపల్లి వుల్లయ్య గ్రావణి సరిత కవిత రమేష్ వెంకన్న రవి వీరన్న కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటా

### మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నరసింహుల పేట నవంబర్ 22



డోర్నకల్ నియోజకవర్గం లో కార్యకర్తకు కష్టం వస్తే తాను అండగా ఉండి ఆదుకుంటానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు శనివారం మండలంలోని పకీర తండకు చెందిన ఆంగోతి భాను శుక్రవారం ప్రమాదవశాత్తు ఆకేరు వాగులో పడి మృతి చెందడంతో వారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వారి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటానని భరోసా కల్పించారు ఈ పరామర్శ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు రవి చందు బాల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు పాటించని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే మూసీ వేయాలి

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని కి వినతి పత్రం అందించిన వామపక్ష విద్యార్థి సంఘాలు

### చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

నవంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, పి.డి.ఎస్.యు, ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, ఏ.ఐ.ఎస్.బి, పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతినిధి బృందంగా వినతి పత్రం అందజేయడం జరిగింది. హనుమకొండ జిల్లా పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకుండా, ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ, అనుమతులు పొందిన పత్రాల ప్రకారం కాకుండా స్కూల్ బోర్డులపై ఐఐటి, నీట్, డి.జి, ఒలంపియాడ్, ఇటెక్నో, స్మార్ట్, ఇంటర్నేషనల్ మరియు పబ్లిక్, ప్రైమ్ లాంటి తోక పేర్లు తగిలించుకొని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం 10 నుండి 15 శాతం ఫీజులను ఎఫ్.ఆర్.సి తో సంబంధం లేకుండా ఇష్ట రీతిలో ఫీజులు పెంచుకుంటూ అడ్మిషన్, పరీక్ష, కంప్యూటర్, లైబ్రరీ, స్పోర్ట్స్, డెవలప్మెంట్, లాంటి రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారు. ట్రస్ట్ లు, సొసైటీల



పేరుతో నడిపే ఈ పాఠశాలల్లో సంబంధిత అధికారులు ఆడిట్ చేయకపోవడంతో కోట్ల రూపాయల బ్లాక్ దందాలకు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్పడుతున్నారు. తక్షణమే సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ పాఠశాలల్లో వసూలు చేసిన ఫీజులన్నింటిపై ఆడిట్ చేయించాలని డిమాండ్ చేస్తున్నాము. సేవారంగంలో ఉండాల్సిన పాఠశాలలను వ్యాపార కేంద్రంగా మార్చి వేశారు. ఈ పాఠశాలలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రౌండ్ గాని, ఫైర్ సేఫ్టీ గాని, విద్యార్థులకు నిబంధనల ప్రకారం వాష్ రూమ్ లు కూడా లేని దుస్థితి నెలకొంది. విద్య సంవత్సరము ప్రారంభం కాగానే పాఠశాల పరిధిలోనే ఒక క్లాస్ రూంలో స్టోర్స్ ని ఏర్పాటు చేసి పుస్తకాలు, యూనిఫామ్స్, స్టేషనరీ లాంటివి బలవంతంగా ఇష్టం వచ్చిన రేట్లకు అమ్మకాల చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయలు దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటివన్నీ ఎలా చేస్తారని ప్రశ్నించడానికి వెళ్లే విద్యార్థి సంఘాలను మరియు సామాజిక కార్యకర్తల్ని, జర్నలిస్టులపై ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టా రీతిన దుర్భాషలాడుతూ దాడులు చేస్తున్న పరిస్థితి ఎదురవుతుంది.ఇంత జరుగుతున్నప్పటికి సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు ఎక్కడో ఒక పాఠశాలను సీజ్ చేసి చేతులు దులుపుకునే పరిస్థితి ఉంది. నిరుద్యోగంతో పాఠశాలలు పెట్టుకుంటున్నామని మొసలి కన్నీరు కార్చే యాజమాన్యాలు ఒకే పేరుతో సుమారు 1 నుండి 3 బ్రాంచ్ లను నెలకొల్పుకుంటూ, నియమ,నిబంధనలను పాతరేస్తున్నాయి. ఇటువంటి పాఠశాలలను వామపక్ష విద్యార్థి సంఘాలుగా గుర్తించి వాటి పేర్లను, ఫోటోలను జతచేస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారికి అందివ్వటం జరిగింది అని అన్నారు. ఇట్టి పాఠశాలలపై తక్షణమే ఎంక్వైరీ చేసి, వాటి అనుమతులు రద్దు చేసి, ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ నిర్వహిస్తున్న పాఠశాలలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలి. ఆ యాజమాన్యాలపై క్రిమినల్, చీటింగ్ కేసులను నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి, ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి హాకీమ్ నవీద్, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్. హనుమకొండ జిల్లా కార్యదర్శి మాస్ సావిత్రి, అధ్యక్షులు స్టాలిన్, పి.డి.ఎస్.యు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, అధ్యక్షులు వంశీ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి, పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, శ్రీపతి వినయ్,ఏ.ఐ.ఎస్. ఎఫ్. జిల్లా నాయకులు బండి లావణ్య, నగరారపు అనూష, పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు ముషారాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి

*గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*

నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన వృద్ధుడు ఇస్లావత్ జవహర్‌లాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 20న జవహర్‌లాల్ తన టివిఎస్ ద్విచక్రవాహనంపై ఏపూరు గ్రామానికి వెళుతున్న క్రమంలో జాతీయ రహదారి దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొట్టిందని, ఈ సంఘటనలో కింద పడిపోయిన జవహర్‌లాల్ తీవ్రంగా గాయపడగా మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి కుమారుడు రాజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## శివాలయానికి అలారం మైక్ బహుకరణ

*గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*



గూడూరులోని సనాతన శివాలయానికి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ అలారం సిస్టంతో కూడిన మైకుసెట్లను బహుకరించారు. ఈమేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైక్‌సెట్‌ను ఆలయ కమిటి ప్రతినిధులకు అందజేసారు. మైక్ బహుకరించిన కొమ్మాలునాయక్‌ను ఆలయ కమిటి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లును కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు గాదె సాగర్, పెసరి శివ, అర్చకులు భానుశాస్త్రి, ఆశిష్‌పాండేతో పాటు పలువురు ఆలయ కమిటి సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అయ్యప్పదీక్షా స్వాములు, యువకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### : ప్రభుత్వ విప్ బీర్ల పలు అభివృద్ధి

### కార్యక్రమాలకు శంకుస్థాపన...

*బొమ్మలరామారం నవంబర్ 22 ప్రభాతవార్త :*

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష యమని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని పకీరిగూడెం, నాగినేనిపల్లి గ్రామాలను పర్యటించిన అయినా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం పాల్గొని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం పాలనలో బొమ్మలరామారం మండలం అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలను, తెలుసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నానన్నారు. మండల జరుగుతున్న రోడ్డు పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రోడ్లు లేని మిగతా గ్రామాలకు రోడ్లు వేయడమా లేదా, ఉన్న రోడ్లకు రెన్యువల్ చేసే విధంగా ఆర్ అండ్ బి అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని ప్రతిపాదనలతో మంజూరు చేసే విధంగా కృషి చేస్తున్నా అన్నారు. పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. హాజీపూర్, మైసిరెడ్డిపల్లి, తిరుమలగిరి, నాగినిపల్లి గ్రామాల రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నాగిని పల్లి గ్రామంలో 1 ఎకర.స్థలంలో 4 కోట్ల రూపాయల తో మంజూరైన 33( సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం చేశారు. మేడిపల్లి నుండి పకీరు గూడెం గ్రామాల మధ్యన నిలిచిపోయిన డబల్ రోడ్డు నిర్మాణం కోసం డి ఎం ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన ఒక కోటి 70 లక్షల రూపాయలతో నిర్మాణం పనులకు, నాగినిపల్లి గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ఎన్ఆర్ఐజీఎస్ ద్వారా 20 లక్షలు, సి ఆర్ ఆర్ నిధుల ద్వారా గ్రామంలో సిసి రోడ్ నిర్మాణం కోసం 8 లక్షల రూపాయలు,అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరైన 8 లక్షల రూపాయలతో గ్రామంలో పనుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీను నాయక్, నాయకుడు జంగారెడ్డి, చీర రాజేశ్వర్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, తో పాటు పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవామ్తుండలంలోని*



మహమూద్ పట్నం, కేసముద్రం, కలవల గ్రామాలలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ తేమశాతం తక్కువగా ఉన్నటువంటి వరి ధాన్యాన్ని తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలని అన్నారు అనంతరం కలవల గ్రామంలో వ్యవసాయ శాఖ రూపొందించిన పంటల నమోదు, ఎరువుల కార్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ డికొండ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాలకు ఐటిడిఏ నిధులివ్వాలి

*గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి ఐటిడిఏ నిధులు విడుదల చేయాలని బిజెపి గిరిజనమోర్చా నాయకుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయానికి శనివారం తరలివెళ్లిన బృందం ఎపిఓకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా గిరిజనమోర్చా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు, గిరిజన రైతుల వ్యవసాయసాగుకు అవసరమైన పనిముట్లు, పరికరాలకు నిధులు కేటాయించాలని, ఏజెన్సీ గ్రామాల్లో పెసా కమిటీలు వేసి చట్టం పకడ్బందిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, గిరిజన యువకులకు ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అవకాశాలు కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎపిఓకు వినతిపత్రం అందజేసిన వారిలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు, రమేష్, సుధీర్, బాలు, బిజెపి జిల్లా కౌన్సిల్‌మెంబర్ మేర్గు మల్లయ్య ఉన్నారు.

## విద్యార్థుల మధ్య బిర్సాముండా జయంతి

*గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*



భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శనివారం గూడూరులోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థుల మధ్య జరుపుకున్న ఈ వేడుక సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిన బిర్సా ముండా చరిత్ర గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ల వెంకన్న, హెచ్ఎం వి రాముడు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పోచలయ్య, అరుణశ్రీ, జయశ్రీ, విజయ, పద్మ, యమున పాల్గొన్నారు.




## ఎన్కౌంటర్ల హత్యాకాండను వెంటనే ఆపాలి

*కొత్తగూడ, నవంబర్ 22, ప్రభాత వార్త*

కగార్ పేరుతో జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ ప్రాంతంలో అరెస్టు చేసిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులను మరి కొంతమందిని పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని, ఆ తర్వాత మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడైన హెడ్మాతో సహా ఆరుగురిని తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి అడవిలో కాల్చి చంపారని, ఈ విధంగా పట్టుకున్న వారందరినీ అరెస్టు ప్రకటించకుండా ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపడం రాజ్యాంగాన్ని చట్టాలను కాలరాయడమే అని అన్నారు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న పాసిస్టు దమనకాండను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖండిస్తుందని అన్నారు. ఆదివాసీలను నిర్వాసితులను చేసే విధానాలను రద్దు చేయాలని, అరెస్టు చేసిన మావోయిస్టులందరినీ బహిరంగంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శ్రీశైలం, సోమన్న, బాబి, వెంకటేష్, విజయ, రమాదేవి, సారంగపాణి, సదయ్య లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

*కొత్తగూడ, నవంబర్ 22, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిరక్ష ్యల్లి వహిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు కంగాల పాపయ్య, చిత్తరి పాపయ్యలు అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలన్న డిమాండ్ తో ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాల గురించి వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను శనివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. పెన్షన్స్ పెంచకపోవడం, సబ్సిడీ గ్యాస్ అమలు చేయకపోవడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. గత సంవత్సరం వరి రైతులకు బోనస్ ఇవ్వలేదన్నారు. 3సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజాధనాన్ని విచలవిడిగా ఖర్చు చేయకుండా ఇచ్చిన హామీల అమలు కోసం దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ల ముందు జరుపు ధర్నా జయప్రదానికి ప్రజలు పెద్ద మొత్తంలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పి వై ఎల్ జిల్లా నాయకులు రాజబోయిన రాజుతోపాటు ప్రభాకర్ వెంకన్న , పాపయ్య, మల్లేశం, బాలు, వెంకటేష్ పాల్గొన్నారు.

## .రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ కు ఎంపిక

*సముద్రం, నవంబర్ 22 ప్రభాతవా*



కేసముద్రం హైస్కూల్ కు చెందిన విద్యార్థులు రుచిత, అలినా లు రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం బంధుల రాజు పిడి కొమ్ము రాజేందర్ లు తెలిపారు. జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా పోటీల్లో ప్రతిభా ప్రదర్శించిన ఈ విద్యార్థులు ఈ నెలలో కరీంనగర్, మేడ్చల్ జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ మధుగిరి సదయ్య,నరసింహారెడ్డి, మదన్మోహన్,సురేష్,గంద సిరి శ్రీనివాస్, భద్ర సింగ్,కే శ్రీనివాస్ కుమారస్వామి, సత్యనారాయణ, నాగయ్య, జ్యోతి,లక్ష్మి ్మ కుమారి,కృష్ణవేణి యాదగిరి అభినందించారు.

# పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు, యుడైస్, ఆధార్, అపార్ జారీ, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లా 93.55 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచడానికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు ప్రస్తుతం 68.30 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు తక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎలా పెరుగుతుందని అని ప్రశ్నించారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు 62 శాతంగా ఉండటంతో, దీన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, వివరాలను తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. గత నెల జరిగిన సమావేశంలో 32 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్మెంట్ ఉందని, ప్రస్తుతం వాటికి అదనంగా 7 పెరిగి 39 అయ్యాయని పేర్కొంటూ, తగ్గాల్సిన సంఖ్య పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన 943 పనులకు 634 పనులు పూర్తి అయ్యాయని, సంవత్సరన్నర కాలం గడిచినా ఇంకా ఎందుకు పెండింగ్ ఉన్నాయని సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తెచ్చి నెల రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఏఐ లాబ్స్ ఏర్పాటుకు ప్రతి పాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్విఘ్నం..నిరాండబరం...పిఆర్ అధికారుల తీరుతెన్ను..!?

## -నిర్మాణం పూర్తయిన ప్రారంభంకానీ నిత్యాన్నదాన సత్రం...

## -అంత్య పుష్కరాలకైనా నిత్యాన్నదాన సత్రం అందుబాటులోకి వచ్చేనా..!

## -నిర్లక్ష్యం నీడలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు..!

మహాదేవపూర్, నవంబర్ 22, ప్రభాతవార్త





పంచాయతీరాజ్ శాఖ నిధుల నుండి కోటి రూపాయలతో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన నిత్యాన్నదాన సత్రం ఇప్పటివరకు భక్తులకు అందుబాటులోకి రాలేదు. మే నెలలో అత్యంత వైభవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సరస్వతి పుష్కరాలకు అందుబాటులోకి వస్తుందని ఆశించిన అందు బాటులోకి రాకపోవడంతో పంచాయతీరాజ్ శాఖ, దేవదాయ శాఖ అధికారుల తీరుపై దర్శనానికి వచ్చే భక్తులు, గ్రామ ప్రజలు పెదవి విరుస్తున్నారు. కాగా నిత్యం కాళేశ్వర ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు దర్శనార్థం వచ్చి వెళ్తుంటారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు పూర్తిస్థాయిలో అన్నదాన సత్రాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు హోటళ్లకు వెళ్లాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాళేశ్వర ఆలయాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుంటే మంత్రి మాట పెడచెవిన పెడుతూ పంచాయతీరాజ్ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు నిరక్ష్యం నీడలో మూలుగుతున్నారు. అన్నదాన సత్రం నిర్మాణం పూర్తయిన అందుబాటులోకి తీసుకురావడంలో అటు పంచాయతీరాజ్ శాఖ, ఇటు దేవదాయ శాఖ అధికారులు ప్రారంభోత్సవం చేయడంలో నిరక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2026 మే 21 నుండి జూన్ 1 వరకు జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకైనా అందుబాటులోకి వస్తుందో రాదో అని భక్తులు చర్చించుకుంటున్నారు. స్థానిక నాయకులు ఐటీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభోత్సవం నిర్వహించి భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు వారిని కోరుతున్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150వ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బన్నా ప్రభాకర్ అధ్యక్షతన, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులతో కలిసి వందే మాతర గేయం ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతర గీతం ఎంతో మంది ఉత్తేజ పరిచి యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని అన్నారు

# దేశ రక్షణలో యువత ముందుండాలి

నర్మెట, నవంబరు 22 ప్రభాతవార్త :

ప్రాణత్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సిద్ధించుకున్న మనం దేశ రక్షణలో ముందుండాలని బిజెపి మండలశాఖ అధ్యక్షుడు ధరావత్‌రాజు అన్నారు. వందేమాతర గీతానికి 150ఏళ్ల పూర్తయిన సందర్భంగా మోడల్‌స్కూల్ విద్యార్థులతో కలిసి శనివారం నర్మెటలో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో మానవహారం నిర్వహించి వందేమాతర గీతం ఆలపించారు. భరతమాత విముక్తికోసం లక్షలమంది ప్రాణ త్యాగాలతో స్వాతంత్రం సిద్ధించిందని కొన్ని దుష్టశక్తులు దేశంలో అలజడి సృష్టించడానికి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వారిని యువత తిప్పికొట్టి దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు అనిల్ కుమార్, బైరగోని ఆంజనేయులు, చెవుల రాజు, రాజమైన శ్రీనివాస్, జంగిటి నాగేశ్వర్, పాతూరు నారాయణరెడ్డి, వైద్యం సుధాకర్, రంజిత్, పులి కపిల్, విద్యార్థినీ విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పారదర్శకంగా చీరల పంపిణీ

## - కార్మికులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా చీరల పంపిణీ చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శనివారం జనగామ పట్టణంలోని ఓంసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన చేనేత చీరలను పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాముఖ్యతనిస్తూ, గ్రామీణ చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సంప్రదాయ హస్తకళల అభివృద్ధికి కీలకంగా తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా చీరల పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. మహిళల సాధికారత, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను మరింత స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ, ఆర్డీఓ జనగాం, జడ్ఎస్ ఓబీ సభ్యులు, ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులు, లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- పాలకుర్తి మండలంలో..:** పాలకుర్తి మండలంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరై చీరలు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు చేనేత చీరలను అందించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంపట్ల ప్రాముఖ్యతనిస్తూ స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ, ఆర్డీవోస్టేషన్‌ఘన్‌పూర్, ఎఎంసీ చైర్మన్, ఎంఎస్ ఓబీ సభ్యులు, ఎంపీడీవోలు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.